**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499

సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక

**టీవీ రిపోర్టర్లు కావలెను**

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499

యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్: పేరపోగు వెంకటేశ్వర్లు ఆదివారం 14-09-2025 సంపుటి : 11 సంచిక : 217 పేజీలు : 8 వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించకండి

**కొత్త తరహా నేరాలను సాంకేతికతతో అరికట్టండి**

**శాంతిభద్రతలతోనే రాష్ట్రానికి పెట్టుబడులు**

**జిల్లాల ఎసపీలతో సిఎం చంద్రబాబు**



అమరావతి,సెప్టెంబరు13 : రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ తనకు అత్యంత ప్రాధాన్యమైన అంశమని.... ఈ విషయంలో రాజీ అనేది లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. లా అండ్ ఆర్డర్ బాగుంటేనే పెట్టుబడులు వస్తాయి. ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయి. రాష్ట్ర గ్రోత్ రేట్ పెరుగుతుంది. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇదే నా విధానం అని సీఎం అన్నారు. జిల్లాల ఎస్పీల బదిలీ నేపథ్యంలో వారితో సీఎం సమావేశం నిర్వహించారు. శాంతి భద్రతలు సహా పలు అంశాలపై ఎస్పీలకు దిశా నిర్ధేశర చేశారు. కొందరు ఎస్పీలు నేరుగా సమావేశానికి హాజరు కాగా... మరికొన్ని జిల్లాల ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించకండి. నేరాల తీరు మారింది. కొత్త తరహా నేరాలు... కొత్త తరహా నేరస్తులు వచ్చారు. ఈ విషయంలో పోలీసులు కూడా అప్ డేట్ కావాలి. అప్పుడే శాంతి భద్రతలను పటిష్టంగా కొనసాగించగలమని సీఎం అన్నారు. అన్ని కోణాల్లో ఆలోచించి మీకు ఎస్పీలుగా అవకాశం ఇచ్చాను. బెస్ట్ ఫెర్మామెన్స్‌తో ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి. తొలిసారి సీఎం అయినప్పటి నుంచి నా ఫోకస్ లా అండ్ ఆర్డర్ మీదే ఉండేది. ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజం, మత ఘర్షణలు వంటి వాటి విషయంలో చాలా కఠినంగా ఉండేవాడిని. ఫ్యాక్షన్ అణిచివేత కోసం మా పార్టీ ప్రజా ప్రతినిధులను కూడా అరెస్టు చేసిన సందర్భాలు రాయలసీమలో ఉన్నాయి. అంత కఠినంగా ఉండడం వల్లనే నాడు ఫ్యాక్షన్‌ను దూరం చేయగలిగాం. ఫ్యాక్షన్‌లో ప్రాణాలు కోల్పోయిన వారి పిల్లలను ఎన్టీఆర్ మెమోరియల్ స్కూల్‌లో చదివించాను. వారు మళ్లీ ఫ్యాక్షన్ వైపు వెళ్లకుండా చర్యలు తీసుకున్నాను. నాడు తెలంగాణలో నక్సల్ విషయంలో చాలా భయంకరమైన పరిస్థితులు ఉండేవి. తెలంగాణ పల్లెల నుంచి హైదరాబాద్ సరిహద్దు జిల్లాల వరకు నక్సలైట్లు- ఉండేవాళ్లు. దీంతో చాలా మంది తెలంగాణ నేతలు ఎన్నికల సమయంలో తప్ప గ్రామాలకు వెళ్లే వాళ్లు కాదు. ఒకసారి పోలీస్ స్టేషన్ పేల్చివేస్తే పోలీసులు వెళ్లడానికి భయపడ్డారు. నేను స్వయంగా వెళ్లి పోలీసుల్లో ÷-థసైర్యం నింపాను. తరువాత గ్రేహౌండ్స్ వంటి విభాగాలను తెచ్చాం. దీంతో నక్సలిజాన్ని అణిచి వేశాం. నాడు ఉప ప్రధానిగా ఉన్న అద్వానీని ఆహ్వానించి ఈ కార్యక్రమాలు వివరించాను.' అని సీఎం చంద్రబాబు అన్నారు. నాడు చాలా కఠినంగా ఉన్నాను కాబట్టే అలిపిరిలో నాపై దాడి చేశారు. నాపై దాడి సమయంలో ముందు అది ప్రమాదం అనుకున్నాను. కానీ బాంబు దాడి అని అక్కడకు వచ్చిన ఎస్పీ చెప్పారు. నాతో ఆసుపత్రికి ఎందుకు వచ్చారు..? వెంటనే ఆ ఏరియాను బ్లాక్ చేసి సెర్చ్ ఆపరేషన్ చేయండని ఆదేశించాను. ఇంకా ఏమైనా -ల్గ÷కె-మోర్ మైన్లు ఉంటే తొలగించాలని... వేరే వాళ్లకు వాటితో ప్రమాదం వాటిల్లకుండా చూడాలని పోలీసులకు చెప్పాను. దొరికిపోతాం అనే భయం ఉంటే నేరాలు తగ్గించవచ్చు. బెజవాడలో రౌడీ వ్యవహారాలు ఎక్కువగా ఉండేవి. సమర్థులైన అధికారులతో ఇక్కడ రౌడీయిజం లేకుండా చేశాం. నాడు కఠినంగా వ్యవహరించడం వల్లనే హైదరాబాద్‌కు పెట్టబడులు వచ్చాయి. నేడు బ్రాండ్ అయ్యింది. మనం తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తులో అనేక మార్పులకు కారణం అవుతాయి.' అని చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు రాజకీయ నాయకులు అవసరానికి రౌడీలను, క్రిమినల్స్‌ను వాడుకునే వాళ్లు. అయితే నేడు రాజకీయాల ముసుగులో నేరాలు చేస్తున్నారు. పాలిటిక్స్‌ను క్రిమినలైజ్ చేశారు. వివేకా హత్య విషయంలో ఏం జరిగిందో ప్రతి పోలీసు అధికారి స్టడీ చేయాలి. ఒక దారుణ హత్యను గుండెపోటు- అన్నారు... తరువాత హత్య అన్నారు... తరవాత నాపై నెట్టారు... సీబీఐ కావాలి అన్నారు...తర్వాత వద్దు అన్నారు... ఇలా ఒక్కటి కాదు... దేశంలో మరే కేసులోనూ ఇన్ని మలుపులు ఉండవు. పోలీసు అధికారులకు ఇదొక పెద్ద కేస్ స్టడీ. ఇదొక్కటే కాదు... మొన్న మన ప్రభుత్వంలో సింగయ్య మృతి ఉదంతాన్ని గమనించే ఉంటారు. వాళ్ల కారు కింద పడి వాళ్ల కార్యకర్త చనిపోతే కూడా పట్టించుకోలేదు. దాన్ని దాచి పెట్టారు. రెండు రోజుల తరువాత వీడియో బయటపడకపోతే ఘటన ఎలా జరిగిందో కూడా తెలిసేది కాదు. ఈ విషయంలో పోలీసు అధికారులు తప్పుడు ప్రచారాన్ని నమ్మారు. చివరికి విషయం బయటపడ్డాక... కార్యకర్తపై కారు ఎక్కించిన పార్టీ నేతలే బాధిత కుటు-ంబంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడించారు. అంబులెన్స్ లో ఏదో జరిగిందని చెప్పే ప్రయత్నం చేశారు. అంటే వాళ్ల క్రిమినల్ పాలిటిక్స్ ఎలా ఉంటాయో మీరు అర్థం చేసుకోవాలి. అలాంటి వాళ్లు ఉన్న రోజుల్లో మనం ప్రభుత్వాలు నడుపుతున్నామనేది మీరంతా గుర్తుంచుకోవాలని ముఖ్యమంత్రి వివరించారు. నేడు నేరాల తీరు మారింది. అంటే మీ దర్యాప్తు తీరు కూడా మారాలి. -టె-క్నాలజీని 100 శాతం ఉపయోగించుకోండి. ఇన్వెస్టిగేషన్‌లో -టె-క్నాలజీతో బెస్ట్ రిజల్ట్ ఇస్తుంది. సీసీ టీ-వీలు లేకపోతే పాస్టర్ ప్రవీణ్ మృతిని ప్రభుత్వానికి చుట్టేవాళ్లు. ప్రవీణ్ మృతి విషయంలో వాస్తవాలను -టె-క్నాలజీతో స్పష్టంగా చెప్పగలిగాం. లేకుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలకు ఎంత నష్టం జరిగిదో... ఎన్ని గొడవలు జరిగేవో ఆలోచించండి. ప్రజలతో ఫ్రెండ్లీగా... అసాంఘీక శక్తులు భయపడేలా పని చేయండి. సోషల్ మీడియా సైకోలను కట్టడి చేయండి. మహిళల వ్యక్తిత్వ హననం చేసే వాళ్లను ఉపేక్షించకండి. సోషల్ మీడియా ఫేక్ ప్రచారాలు, సైబర్ -క్రై-ం, క్రిమినల్ పాలిటిక్స్ బిగ్ ఛాలెంజ్ గా మారాయి. ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలి... క్రిమినల్స్ కు భయం ఉండాలి. తప్పు చేస్తే దొరుకుతాం అనే ఆలోచన వస్తే నేరాలు తగ్గుతాయి.

# ఉత్తరాంధ్రకు ఆయువుపట్టు భోగాపురం విమానాశ్రయం

**కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.**

**- జూన్ 2026కు నిర్మాణం పూర్తి**





విశాఖపట్నం(విజయసారథి):భోగాపురంలో నిర్మాణ దశలో ఉన్న అంతర్జాతీయ విమానాశ్రయ పనులను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శనివారం నాడు పరిశీలించారు. భోగాపురం చేరుకున్న రామ్మోహన్ నాయుడుకు జి.ఎం.ఆర్ అధికారులు క్షేత్ర స్థాయి లో జరుగుతున్న నిర్మాణ పనుల వివరాలను తెలియపరిచారు. ఈ సందర్భంగా విమానాశ్రయాన్ని అంతటినీ కలియతిరిగి పనులన్నీ సక్రమంగా సాగుతున్నాయి అన్న సంతృప్తిని రామ్మోహన్ నాయుడు వ్యక్తపరిచారు. అనంతరం నిర్మాణం దశను పూర్తి చేసుకున్న రన్ వే ను సైతం పరిశీలించారు. ముందుగా నిర్ణయించుకున్న డి.పి.ఆర్ మేరకు నిర్మాణాలు సక్రమం గా జరుగుతున్నాయని, దేశంలోనే మిన్నగా భోగాపురం ఎయిర్ పోర్ట్ నిలుస్తుంది అన్న ఆశాభావాన్ని రామ్మోహన్ నాయుడు వ్యక్తం చేశారు. తర్వాత విమానాశ్రయ నిర్మాణ పనులు చేపడుతున్న జిఎంఆర్ అధికారులతో సమీక్ష సమావేశంలో రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా పనులు ఎక్కడ వరకు జరుగుతున్నాయి.. ఏ దశలో ఉన్నాయి.. అన్న విషయాలను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు జిఎంఆర్ అధికారులు వివరించారు. ఈ సందర్భంగా తనకున్న సందేహాలను సైతం సమీక్షలో చెప్పి వాటి నుంచి వివరణ తీసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన రామ్మోహన్ నాయుడు జూన్ 2026 నాటికల్లా విమానాశ్రయ నిర్మాణ పనులు పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధమవుతాము అన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గడిచిన 14 నెలలుగా నిర్మాణ పనులు శరవేగంగా సాగుతు న్నాయని.. ఇప్పటికే ఏడుసార్లు ప్రత్యేకంగా ఈ విమానాశ్రయ నిర్మాణ పనులపై క్షేత్రస్థాయి సమీక్ష నిర్వహించానని తెలిపారు.ఢిల్లీ లో నుంచి కూడా రెండు దఫాలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేశానని తెలిపారు. నిర్మాణం పనులు, రన్ వే, టెర్మినల్ బిల్డింగ్ తదితర అంశాలను శరవేగంగా పూర్తి చేసుకొని 86% ప్రోగ్రెస్ తో భోగాపురం వెళుతుందని స్పష్టం చేశారు. వాస్తవానికి ఈ సంవత్సరం సెప్టెంబర్ 10వ తారీఖు కి 79 శాతానికి నిర్మాణ పనులు పూర్తి అవ్వాల్సి ఉండగా ఆ టార్గెట్ కు ముందుగానే స్పష్టం చేశారు. వర్షాకాలంలో ఎదురవుతున్న ఇబ్బందులను జిఎంఆర్ సంస్థ ముందుగానే గుర్తించి అందుకు తగ్గట్టుగానే పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. టెర్మినల్ బిల్డింగ్ 79% పనులు పూర్తి చేసుకుందని, యాక్సిస్ రోడ్స్ 68% పనులు పూర్తి చేసుకున్నాయని తెలిపారు. వీటన్నింటిని ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ కన్నా ముందుగానే (మిగతా 7లో )

# దేశానికి మణిహారం మణిపూర్

**మణిపూర్‌ను దేశంతో అనుసంధానం చేస్తాం**

**రూ.7 వేల కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం**

**మణిపూర్ అల్లర్ల బాధితులకు పరామర్శ**

**శాంతియుతవాతవరణంతోనే అభివృద్ధి సాధ్యం**

**రెండేళ్ల తరవాత మణిపూర్‌లో పర్యటించిన ప్రధాని మోడీ**

**మోడీ రాకతో భారీగా భద్రతా ఏర్పాట్లు**





ఇంఫాల్,సెప్టెంబరు13 : మణిపుర్ పేరులోనే మణి ఉందని అది దేశానికే మణి వంటిదని, మణిపుర్ దేశానికి ప్రకృతి ఇచ్చిన బహుమతి అని ప్రధాని మోడీ కొనియాడారు. మణిపుర్ ను వేగంగా ప్రగతి పథంలో పయనింపజేస్తాం అని మణిపుర్ కోసం రూ.7 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. మణిపుర్‌ను దేశంతో అనుసంధానం చేసే ప్రాజెక్టులు చేపడుతున్నామని, రైలు, రోడ్డు మార్గాల కోసం మణిపుర్ కు నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. భారీ వర్షాల వల్ల హెలికాప్టర్ లో రావడం సాధ్యపడలేదని నరేంద్ర మోడీ తెలిపారు. రోడ్డు మార్గంలో మణిపుర్ కు వచ్చానని అన్నారు. చాలాకాం తరవాత మణిపుర్ లో మోడీ పర్యటించారు. మణిపుర్ లో అల్లర్ల బాధితులను పరామర్శించారు. ఇంపాల్, చురాచంద్ పుర్ లో పలు ప్రాజెక ్టలకు శంకుస్థాపనలు, ప్రారం భోత్సవాలు చేశారు. మణిపుర్ బాధిత కుటుంబాల చిన్నారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మణిపుర్ బహిరంగ సభలో మాట్లాడారు. రోడ్డు మార్గంలో వచ్చేటప్పుడు తనకు తమరు పలికిన స్వాగతం మర్చిపోలేనని, మువ్వెన్నల జెండాలు చేతబట్టి తనకు ఘనంగా స్వాగతం పలికారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. రూ. 8 వేల కో ట్లతో జాతీయ రహదారుల పనులు వేగంగా కొనసాగుతు న్నాయని, మణిపుర్ లో రైల్ కనెక్టివిటీ- భారీగా పెంచుతున్నామని వెూడి పేర్కొన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతుందని చెప్పారు. ప్రస్తుతం మణిపుర్ చేపడుతున్న ప్రాజెక్టులతో మౌలిక సదుపాయాలు, వైద్యసేవలు మెరుగవుతాయని, ఈశాన్య రాష్ట్రాల్లోదశాబ్దాలుగా అనేక వివాదాలు, ఉద్యమాలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి నెలకొంటోందని, శాంతి స్థాపన ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడించారు. శాంతి స్థాపన ద్వారా తమ భావితరాల భవిష్యత్తు (మిగతా 7లో )


# వైసీపీ కార్యకర్తకు మంత్రి లోకేశ్ అభయ హస్తం




అమరావతి, సెప్టెంబర్ 13: ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. వైసీపీ కార్యకర్తకు మంత్రి లోకేశ్ సాయం చేస్తానని అభయ హస్తం అందించారు. తాను ఆపదలో ఉన్నానని.. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా సహాయం అందించాలంటూ మంత్రి నారా లోకేశ్‌ను వైసీపీ కార్యకర్త సోషల్ మీడియా ద్వారా అభ్యర్థించారు. జగన్ ఫ్యాన్స్ క్యాంపెయిన్ పేరుతో లోకేశ్‌కు వైసీపీ కార్యకర్త ట్వీట్ చేశారు.ఈ అభ్యర్థనపై మంత్రి లోకేశ్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా కావాల్సిన సాయం తప్పక అందజేస్తానంటూ వైసీపీ కార్యకర్తకు ఆయన భరోసా కల్పించారు.

# పార్టీ కేడర్‌తో సమావేశం..

**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు**



అమరావతి, సెప్టెంబర్ 13: రాష్ట్రం అభివృద్ధి దిశగా.. సంక్షేమ ఫలాలు ప్రజలకు అందిస్తూ సుపరిపాలన సాగిస్తున్నామని అలాంటి వేళ ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించేందుకు కుట్రలు మొదలయ్యాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి కుట్రలకు పాల్పడే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ జనసేన పార్టీ శ్రేణులకు ఆయన సూచించారు. శనివారం అమరా వతిలోని పార్టీ కార్యాలయంలో జనసేన శ్రేణులను ఉద్దేశించి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల ముసు గులోనో.. యూట్యూబ్ ఛానెళ్ల పేరుతోనో.. మరో మార్గంలోనో కులాలు మధ్య, మతాల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలా కుయుక్తులతో సమాజంలో అశాంతి, అభద్రత కలిగించే వ్యక్తుల నైజాన్ని గత పదేళ్లుగా చూస్తున్నామని ఆయన వివరించారు. వారి ఉచ్చులో పడి, ఆవేశాలకు లోనై, ఘర్షణ వాతావరణానికి తావీయ వద్దంటూ పార్టీ శ్రేణులకు ఆయన హితవు (మిగతా 7లో )

# ఎపిలో పలువురు ఐపిఎస్‌ల బదిలీ

**పలు జిల్లాల ఎస్పీల బదిలీలు..నియామకాలు**

**తిరుపతి ఎస్పీగా తిరిగి సుబ్బారాయుడు నియామకం**

అమరావతి,సెప్టెంబర్13: మొన్న ఐఎఎస్‌లను బదిలీచేసిన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో పలువురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. 14 జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ శనివారం ఆదేశాలు జారీ చేశారు. కాగా, వీటిలో ఏడు జిల్లాలకు ఎస్పీలుగా కొత్త అధికారులను నియమించారు. అలాగే మరో ఏడు జిల్లాలకు ఇతర జిల్లాల ఎస్పీలను బదిలీ చేశారు. అదే విధంగా 12 జిల్లాల్లో ఉన్న వారినే ఎస్పీలుగా కొనసాగిస్తున్నట్లు- జారీ చేసిన ఉత్తర్వుల్లో సీఎస్ స్పష్టం చేశారు. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ: రాహుల్ మీనా, బాపట్ల జిల్లా ఎస్పీ: ఉమామహేశ్వర్,శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఎస్పీ: అజితా వేజెండ్ల,తిరుపతి జిల్లా ఎస్పీ: సుబ్బారాయుడు,అన్నమయ్య జిల్లా ఎస్పీ: ధీరజ్ కునుగిలి,వైఎస్ఆర్ కడప జిల్లా ఎస్పీ: నచికేత్, నంద్యాల జిల్లా ఎస్పీ: సునీల్ షెరాన్ కొత్త ఎస్పీలుగా నియమితులయ్యారు. విజయనగరం జిల్లా ఎస్పీ: ఎ.ఆర్.దామోదర్,కృష్ణా జిల్లా ఎస్పీ: విద్యాసాగర్ నాయుడు, గుంటూరు జిల్లా ఎస్పీ: వకుల్ జిందాల్, పల్నాడు జిల్లా ఎస్పీ: డి.కృష్ణారావు, ప్రకాశం జిల్లా ఎస్పీ: హర్షవర్ధన్ రాజు,చిత్తూరు జిల్లా ఎస్పీ: తుషార్ డూడి,శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ: సతీష్ కుమార్ వీరంతా ఈ జిల్లాలకు ఇతర జిల్లాల నుంచి బదిలీ చేయబడ్డారు.

# హైదరాబాద్ రాష్ట్రానికి ఎన్నికైన తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు



( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

## -నేడు ఆయన వర్ధంతి

బూర్గుల రామకృష్ణారావు బహుభాషావేత్త, స్వాతంత్ర్యోద్యమ నాయకుడు, రచయిత, న్యాయవాది. హైదరాబాదు రాష్ట్రానికి ఎన్నికైన తొలి ముఖ్యమంత్రి. రెండు రాష్ట్రాలకు గవర్నరుగా కూడా పనిచేసాడు. రామకృష్ణరావు 1899 మార్చి 13 న నరసింగరావు, రంగనాయకమ్మ దంపతులకు మహబూబ్ నగర్ జిల్లా, తలకొండ పల్లి మండలం కల్వకుర్తి దగ్గరలోని పడకల్ గ్రామంలో జన్మించాడు. వీరి స్వగ్రామం బూర్గుల, ఇంటి పేరు పుల్లం రాజు వారు. అయితే స్వగ్రామమైన బూర్గుల నామమే వారి ఇంటిపేరుగా మారింది. ధర్మపంత్ స్కూలు (హైదరాబాద్) లో ప్రాథమిక విద్యను అభ్యసించాడు. 1915లో మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యాడు. పూణె లోని ఫెర్గూసన్ కళాశాలలో బీఏ (హానర్స్) డిగ్రీ చదివాడు. బొంబాయి విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్బీ (లా డిగ్రీ) పూర్తిచేసి, హైదరాబాద్‌లో న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. బూర్గుల దగ్గర పివినరసింహారావు జూనియర్ లాయర్‌గా పనిచేశాడు. బూర్గుల1924లో పెళ్ళి చేసుకున్నాడు. 1923లో హైదరాబాదులో న్యాయవాద వృత్తి ప్రారంభించి అగ్రస్థాయికి చేరాడు. న్యాయవాదిగా ఉంటూనే, రాజకీయాల్లో పాల్గొనడం జరిగింది. ఆంధ్రోద్యమం, గ్రంథాలయోద్యమం, భూదానోద్యమం మొదలైన వాటిలో పాల్గొన్నాడు. మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి మొదలైన వారితో కలిసి పనిచేసాడు. శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయంకు అధ్యక్షుడిగా, కార్యదర్శిగా పనిచేసాడు. హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెసు వ్యవస్థాపకుల్లో బూర్గుల ప్రముఖుడు. పార్టీ తరపున ఆయన అనేక కార్యక్రమాలకు నేతృత్వం వహించాడు. 1931లో నల్గొండ జిల్లా దేవరకొండలో జరిగిన రెండవ ఆంధ్రమహాసభకు బూర్గుల అధ్యక్షత వహించాడు. శాసనోల్లంఘన ఉద్యమంలోను, క్విట్ ఇండియా ఉద్యమంలోను పాల్గొని కారాగారవాసం అనుభవించాడు. 1948లో పోలీసు చర్య తరువాత హైదరాబాదు రాష్ట్రం ఏర్పాటు అయి, వెల్లోడి ముఖ్యమంత్రిగా సైనిక ప్రభుత్వం ఏర్పడినపుడు, ఆయన రెవిన్యూ, విద్యాశాఖల మంత్రి అయ్యాడు. రెవెన్యూ మంత్రిగా వినోబాభావే ప్రారంభించిన భూదానోద్యమానికి చట్టబద్దత కల్పించాడు. 1948 జనవరిలో ప్రభుత్వ ఏజెంట్ జనరల్‌గా హైదరాబాద్ వచ్చిన కె.యం. మున్షీని నిజాం ఆజ్ఞలకు విరుద్ధంగా అందరికన్నా ముందే సందర్శించి పాలకుల ఆగ్రహానికి గురయ్యారు. ఆ సంవత్సరంలోనే హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ నాయకుడై ప్రజా ఉద్యమానికి సారథ్యం వహించాడు. హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావడానికి కృషి సల్పిన తీరు విశేషమైనది. రాజకీయ రంగంలోనే కాకుండా సాంఘిక సాంస్కృతిక రంగాల్లో వీరు చేపట్టిన సేవ ప్రత్యేకమైనది. ఖాదీ బోర్డు విచారణ సంఘం, మధ్యప్రదేశ్ విషయ పరిశీలన సంఘం, ఆంధ్రప్రదేశ్ భారత్ సేవక సమాజం అధ్యక్షులుగా ఉన్నాడు. చరిత్ర, శాస్త్ర విజ్ఞానాల తెలుగు ఉర్దూ అకాడమీ, భారతీయ విద్యాభవన్, ప్రశాంతి విద్వత్ పరిషత్ అధ్యక్షులుగా గొప్ప సాంస్కృతిక సేవలందించాడు. క్లాసికల్ లాంగ్వేజి కమిషన్ సభ్యులుగా, దక్షిణ భారత హిందీ ప్రచార సభ, సంస్కృత పరిషత్‌ల ఉపాధ్యక్షులుగా భాషా సేవలు అందించాడు. 1952లో మొదటిసారి హైదరాబాదు రాష్ట్రానికి ఎన్నికలు జరిగిపుడు, మహబూబ్‌నగర్ జిల్లాలోని షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి హైదరాబాద్ శాసనసభకు ఎన్నికయ్యాడు. ఆ ఏర్పడిన ప్రజాప్రభుత్వంలో ముఖ్యమంత్రి అయ్యాడు. పూర్తి మెజారిటీ లేకున్ననూ, మంత్రివర్గంలో సంపూర్ణ సహకారం లేకున్ననూ, పరిపాలన దక్షుడైన ముఖ్యమంత్రిగా పేరుగాంచాడు. 1956లో హైదరాబాదు రాష్ట్రంలోని తెలుగు మాట్లాడే ప్రాంతాలను విడదీసి, కోస్తా, రాయలసీమ లతో కలిపి ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటు అయినపుడు, కొత్త రాష్ట్రానికి నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడు. బూర్గుల, కేరళ రాష్ట్రానికి గవర్నరుగా వెళ్ళాడు. 1960 వరకు కేరళ గవర్నరుగా పనిచేసి, తరువాత 1962 వరకు ఉత్తర ప్రదేశ్ గవర్నరుగా పనిచేసాడు. 1953లో ఆంధ్ర విశ్వవిద్యాలయం అయనకు డాక్టర్ ఆఫ్ లిటరేచర్ గౌరవపట్టాను ప్రదానం చేసింది. 1956లో ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టర్ ఆఫ్ లాస్ అనే పట్టాను ఇచ్చింది. బూర్గుల 1967, సెప్టెంబర్ 14 న గుండెపోటుతో మరణించాడు

# మేం పార్టీ మారలేదండి....

హైదరాబాద్, సెప్టెంబర్ 13, తెలంగాణ రాజకీయాల్లో పార్టీ ఫిరాయింపుల వ్యవహారం వివాదాస్పదమైంది. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారం కోల్పోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. దీంతో బీఆర్ఎస్ నుంచి గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు అధికర కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీనిపై బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. ఫిరాయింపు ఎమ్మెల్యేల ఎన్నిక రద్దు చేయాలని కోరింది. కోర్టు చర్య తీసుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను ఆదేశించింది. స్పీకర్ జాప్యం చేయడంతో బీఆర్ఎస్ నేతలు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీంతో సుప్రీం కోర్టు పార్టీ మారిన ఎమ్మెల్యేపై చర్యలకు గడువు విధించింది. దీంతో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఇటీవలే నోటీసులు జారీ చేశారు. దీంతో పది మంది ఎమ్మెల్యేలు తాజాగా స్పీకర్ నోటీసులకు వివరాణ ఇచ్చారు. అయితే విశేషం ఏమిటంటే పది మంది ఎమ్మెల్యేల్లో 8 మంది తాము పార్టీ మారలేదని వివరణ ఇవ్వడం ఇప్పుడు ఆశ్చరకరంగా మారింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని ప్రతిపక్షం ఆరోపించింది. ఫిరాయింపు నిరోధక చట్టం ప్రకారం, వారిని అనర్హులుగా ప్రకటించాలని పిటిషన్లు దాఖలయ్యాయి. సుప్రీంకోర్టు గత జులై 31న తీర్పు ఇచ్చి, స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. ఆదేశాలు ఆలస్యాన్ని విమర్శించి, పార్లమెంట్‌కు ఈ విధానాన్ని పునర్విచారించాలని సూచించింది. ఫిబ్రవరి నుంచి నోటీసులు జారీ అయ్యాయి, ఇది రాజకీయ ఒత్తిడిని పెంచింది. ఈ కేసు రాష్ట్రంలో పార్టీ మార్పులకు ఆటంకం కల్పుతున్నట్లు కనిపిస్తోంది. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు లిఖితపూర్వకంగా స్పీకర్‌కు సమాధానాలు ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవడం నియోజకవర్గాల అభివృద్ధి కోసమేనని, పార్టీ సభ్యత్వం మారలేదని చెప్పారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలే యాదయ్య, గూడెం మహిపాల్‌రెడ్డి, అరికెపూడి గాంధీ వంటివారు బీఆర్ఎస్ సూత్రాలకు నిబద్ధులమని పేర్కొన్నారు. కొందరు తమ ఫొటోలను మార్ఫింగ్ చేశారని, సీఎంతో కలయికలు గౌరవార్థమేనని వివరించారు. ఇక దానం నాగేందర్, కడియం శ్రీహరి మాత్రం మరిన్ని రోజులు కావాలని కోరారు. 8 మంది ఎమ్మెల్యేకు ఇందుకు ఆధారాలు కూడా చూపించారు. స్పీకర్ వాటిని ఫిరాయింపు ఆరోపణలు చేసినవారికి పంపారు. కొందరు ఎమ్మెల్యేలకు ప్రభుత్వ పదవులు లభించాయి. పోచారం శ్రీనివాస్‌రెడ్డికి వ్యవసాయ సలహాదారు పాత్ర, అరికెపూడి గాంధీకి పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ స్థానం ఇచ్చారు. ఇది బీఆర్ఎస్‌లో ఆగ్రహాన్ని రేకెత్తించింది. గతంలో అరికెపూడి గాంధీ బీఆర్ఎస్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేసి, పార్టీలో బ్రోకర్లు ఉన్నారని అన్నారు. కానీ ఇప్పుడు బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెప్పడం మాట మార్పుగా కనిపిస్తోంది. పాడి కౌశిక్‌రెడ్డి వంటి నాయకులు సవాల్ విసిరారు. ఈ పదవులు ఫిరాయింపు ఆరోపణలను మరింత బలపరుస్తున్నాయి, ఎందుకంటే అవి ప్రతిపక్షాలకు కేటాయించాల్సినవి. స్పీకర్ ప్రసాద్ కుమార్ ఒక్కొక్కరినీ విచారించనున్నారు. బీఆర్ఎస్ ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, న్యాయవాదులు హాజరుకావాలి. విచారణలు ఆలస్యం చేయకుండా చూడాలని స్పీకర్ హెచ్చరించారు. ఈ ప్రక్రియ బీఆర్ఎస్‌కు ప్రయోజనం కలిగించవచ్చు, ఎందుకంటే ఫిరాయింపులు ఆగిపోయాయి. మొత్తంగా, ఈ కేసులు తెలంగాణలో రాజకీయాలను మార్చవచ్చు. అనర్హత తీర్పు వచ్చిన తర్వాత ఉప ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఇది కాంగ్రెస్ ఆధిపత్యాన్ని పరీక్షిస్తుంది. రాజ్యాంగపరమైన బాధ్యతలు, రాజకీయ అవకాశవాదం మధ్య సమతుల్యత అవసరమని ఈ సంఘటనలు సూచిస్తున్నాయి.

# బరితెగిస్తున్న లీడర్లు...

నల్గొండ, సెప్టెంబర్ 13, నడుకుంటేనే పని జరుగుతుంది.. వారానికి రెండుసార్లు వస్తే చాలుశీర్షిక చదివి మమ్మల్ని తిట్టుకుంటున్నారు కదూ. మీ స్థానంలో మేము ఉంటే అలాగే తిట్టుకునే వాళ్ళం. కనబడితే రెండు చెంపలు వాయించే వాళ్ళం కూడా. ఎందుకంటే ఆ శీర్షిక అలా ఉంది కాబట్టి. వాస్తవానికి ఈ తరహా భాషను ప్రయోగించాలంటే మాకు కూడా చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఎందుకంటే మా న్యూస్ వెబ్సైట్ ను అందరూ చూడాలనేదే తాపత్రయం. అంటే తప్ప ఒక సెక్షన్ రీడర్స్ చదవాలనేది కాదు. కాకపోతే జరిగిన దారుణం అటువంటిది. ఇటువంటి దారుణాన్ని వెలుగులోకి తీసుకొచ్చే క్రమంలో ఆ తరహా భాష వాడక తప్పడం లేదు. పెద్ద మనసుతో క్షమిస్తారని కోరుకుంటున్నాం. ప్రభుత్వ పథకాలు పేదలకు అందాలని ఏలుతున్న నాయకులు చెబుతుంటారు. పెద్దపెద్ద సమావేశాలు పెట్టి మరి గొప్పగా వ్యాఖ్యానిస్తూ ఉంటారు. వాస్తవానికి ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకం పేదవాడికి చేరితే అంతకుమించిన ఆనందం ఇంకొకటి ఉండదు. ఎందుకంటే పథకం అనేది పేదవాళ్లకు చేరినప్పుడు క్రమక్రమంగా పేదరికం తగ్గిపోతుంది. తద్వారా జీవించే హక్కు.. అందరికీ సమానంగా ఉంటుంది. ఒకరి మీద ఆధారపడకుండా స్వశక్తితో బతికే వారి సంఖ్య పెరుగుతుంది. అంతకు మించిన ఆనందం ఇంకెక్కడ ఉంటుంది. పైగా పథకాలను పకడ్బందీగా ప్రభుత్వాలు అమలు చేస్తే.. వాళ్ల అధికారానికి ఇబ్బంది ఉండదు. కానీ మన ప్రభుత్వాలు అలా చేయవు కదా. పథకాల విషయంలో అధికార పార్టీ నేతల నొక్కుడు ఎక్కువగా ఉంటుంది కదా. పైగా అధికార పార్టీ నేతలకు పేటెంట్ రైట్ మాదిరిగా ప్రభుత్వ పథకాలు ఉంటాయి కదా.. పైగా ఇలాంటి వ్యవహారాలలో ఏ వ్యవస్థలు జోక్యం చేసుకోలేవు. జస్ట్ చూస్తూ ఉంటాయి. పేదలకు పథకాలు కావాలి కాబట్టి నేతల చుట్టూ తిరుగుతూ ఉంటారు. ఆ అధికార పార్టీలో ఉన్న నాయకులు పేదల అవకాశాన్ని ఆసరాగా చేసుకొని రకరకాల వ్యవహారాలకు పాల్పడుతుంటారు. అయితే తెలంగాణలోని ఓ ప్రాంతంలో ఓ ప్రభుత్వ పథకానికి సంబంధించి ఓ మహిళ అధికార పార్టీ నాయకుడిని కలిసింది. మొదట్లో కచ్చితంగా చేస్తానని హామీ ఇచ్చిన అతడు.. ఆ తర్వాత ఆమెను అనేక పర్యాయాలు తన వద్దకు రప్పించుకున్నాడు. వచ్చిన ప్రతి సందర్భంలో ఆమె అందం అతడిని భూమి మీద నిలువనీయకుండా చేసేది. దీంతో అతడు ఆమె అందాన్ని సొంతం చేసుకోవాలని అనుకున్నాడు. ఇందులో భాగంగానే ఆమె ఫోన్ నెంబర్ తీసుకున్నాడు. ఇక అప్పటినుంచి అసలు కథ మొదలుపెట్టాడు. తన వద్దకు రావాలని.. మల్లెపూలు పెట్టుకోవాలని.. తయారు కావాలని.. వారానికి రెండుసార్లు వచ్చిపోతే సరిపోతుందని.. డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని.. ప్రభుత్వ పథకమే కాదు ఇంకా చాలా అందుతాయని ఆఫరించాడు. దీంతో ఆమె భయపడిపోయింది. ఇలాంటిది తప్పని చెప్పింది. అయినప్పటికీ అతడు వినిపించుకోలేదు. దీనికి తోడు మరింత దూకుడుగా వెళ్లడం మొదలుపెట్టాడు.. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఆమె ఒప్పుకుంది. అయితే అతని బాగోతాన్ని మొత్తం ఫోన్లో రికార్డ్ చేసింది. అది కాస్త సోషల్ మీడియాలోకి ఎక్కడంతో ఒక్కసారిగా సంచలనం నమోదయింది. ఇక్కడ పేర్లు బయట పెట్టవచ్చు. ప్రాంతాలతో సహా వెల్లడించవచ్చు. లీగల్ గా ఇబ్బంది అవుతుంది కాబట్టే ఆ వివరాలు బయట పెట్టడం లేదు. సాధారణంగా అధికార పార్టీ అనగానే కార్యకర్తలకు కొమ్ములు ఉండవు. నాయకులకు పేటెంట్ రైట్స్ ఉండవు. అధికారమనేది కేవలం ఐదు సంవత్సరాలు మాత్రమే ఉంటుంది. ఆ తర్వాత మారిపోతూ ఉంటుంది. కానీ ఇటువంటి నాయకులు అధికార పార్టీలో ఉంటే మాత్రం అధికారం ఐదేళ్లు కాదు కదా.. ఐదు నిమిషాలు కూడా ఉండదు.

# జూపల్లి కామెంట్స్ పై చర్చోపచర్చలు

మహబూబ్ నగర్, సెప్టెంబర్ 13, ఏ మనిషినైనా సరే ఆశావహ దృక్పథం ఉండాలి. సాధిస్తాను అనే సంకల్పం ఉండాలి. గెలుస్తాను అని నమ్మకం ఉండాలి. అలా అయితేనే ముందుకు వెళ్ళగలుగుతారు. అలాకాకుండా నిరాశతో, నిస్పృహతో, భయంతో ఉంటే ఎప్పటికైనా సరే ఓడిపోతారు. ప్రస్తుతం 30 లక్షణాలు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో ఉన్నట్టు కనిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో నాయకుల్లో ఒక రకమైన భయం కనిపిస్తోంది. గులాబీ పార్టీ నుంచి వచ్చిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్లో చేరినప్పటికీ.. ఫిరాయింపుల వ్యవహారంలో స్పీకర్ నోటీసులు ఇవ్వడంతో ఒక్కసారిగా స్వరం మార్చారు. తాము అభివృద్ధినిధుల కోసం మాత్రమే ముఖ్యమంత్రిని కలిసినట్టు కవరింగ్ ఇచ్చారు. ఇందులో ఇంకా కడియం శ్రీహరి, మరో ఎమ్మెల్యే వివరణ ఇవ్వాల్సి ఉంది. వీరు మాత్రమే కాదు, మిగతా ఎమ్మెల్యేలు కూడా భయం భయంతోనే ఉన్నారు. కొంతమంది ఎమ్మెల్యేలు రైతులు యూరియా కొరతతో ఇబ్బంది పడుతుంటే విదేశాలకు వెళ్తున్నారు. రైతులు ధర్నా చేస్తుంటే విదేశాల్లో ఉండి వారు వినోదం చూస్తున్నారు.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాత్రమే కాదు.. భయపడుతున్న వారి జాబితాలోకి ఇప్పుడు ఈ జాబితాలోకి మంత్రులు చేరిపోయారు. తాజాగా మంత్రి జూపల్లి కృష్ణారావు చేతులెత్తేశారు.. ఆదిలాబాద్ జిల్లాలో పర్యటిస్తున్న ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదిలాబాద్ లోని బోద్ ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని అక్కడి ప్రజలు ఆయనను డిమాండ్ చేశారు. దీనిపై కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. " వచ్చేసారి నేను గెలుస్తానో లేదో తెలియదు. ఒకవేళ నేను గెలిచినా కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందో రాదో తెలియదు. అందువల్లే నేను ప్రజలకు ఎటువంటి హామీ ఇవ్వవలేను.. నా జేబులో నుంచి ఖర్చుపెట్టే డబ్బు అయితే చెప్పగలను. ప్రభుత్వం నుంచి వచ్చేదానికి నేను హామీ ఇవ్వలేను" అని మంత్రి స్పష్టం చేశారు.. దీంతో ఆయన చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాలలో సంచలనంగా మారాయి. మరో రెండు పర్యాయాలు తానే ముఖ్యమంత్రి అని రేవంత్ చెప్పుకుంటుంటే.. కృష్ణారావు చేసిన వ్యాఖ్యలు మాత్రం అందుకు విరుద్ధంగా ఉన్నాయి. ఇటీవల కాలంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అదృష్టం మీద నేరుగా విమర్శలు చేస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇవ్వలేదని మండిపడుతున్నారు. ఏకంగా ముఖ్యమంత్రి మాట్లాడుతున్న మాటలకే గట్టి కౌంటర్ ఇస్తున్నారు. పుచ్చుకుపల్లి మాత్రం ఏకంగా కాంగ్రెస్ ప్రభుత్వమే వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రాదని స్పష్టం చేస్తున్నారు.. అంటే ఇప్పుడు ప్రజల్లో కాంగ్రెస్ పట్ల ఆగ్రహం ఉన్నట్టే కదా.. ప్రభుత్వం చేపడుతున్న ఏ పని కూడా ప్రజల్లోకి వెళ్లడం లేదనే కదా.. మరి దీనిపై ముఖ్యమంత్రి ఎలా స్పందిస్తారు.. ఎలాంటి ప్రకటన చేస్తారనేది చూడాల్సి ఉంది. అన్నట్టు జూపల్లి కృష్ణారావు మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తొలి రోజుల్లో ఆయన నియోజకవర్గంలో జరిగిన ఓ ఘటన సంచలనం రేపింది. దాని వెనుక ఉన్నది కృష్ణారావు అని ప్రచారం కూడా జరిగింది. అప్పటినుంచి ఆయన ఏ సభలో కూడా ఆశావాహ దృక్పథంతో మాట్లాడటం లేదని గులాబీ నాయకులు అంటున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితి అర్థమైంది కాబట్టి మంత్రులు వాస్తవాలు మాట్లాడుతున్నారని.. కృష్ణారావు జ్ఞానోదయం అయిందని.. మిగతా వారికి కూడా త్వరలోనే అవుతుందని గులాబీ నేతలు అంటున్నారు.

# ఆర్టీసీ అప్ డేట్

హైదరాబాద్, సెప్టెంబర్ 13, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. స్మార్ట్ కార్డులను ఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయించింది. తెలంగాణ ఆర్టీసీ టికెటింగ్ మరియు బస్ పాస్ వ్యవస్థను ఆధునీకరించడానికి సిద్ధమవుతోంది. ఇందుకోసం ప్రయాణాలకు స్మార్ట్ కార్డులు ప్రవేశపెట్టనుంది. మొదట ఈ సౌకర్యాన్ని విద్యార్థుల బస్ పాస్‌లతో ప్రారంభించి, తరువాత మహిళల కోసం అమలు చేస్తున్న 'మహాలక్ష్మి' ఉచిత బస్సు ప్రయాణ పథకం లబ్ధిదారులకు విస్తరించనున్నట్లు అధికారిక వర్గాలువెల్లడించాయి. టీజీఆర్టీసీ అధికారులు ఇచ్చిన సమాచారం ప్రకారం, బస్ పాస్‌లు పొందడం, రెన్యువల్ చేయడం మరింత సులభం కావడంతో పాటు, సంస్థ డిజిటల్ టెక్నాలజీకి అనుగుణంగా ముందడుగు వేయనుంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షలకుపైగా విద్యార్థి బస్ పాస్‌లు ప్రస్తుతం ఉన్నాయి. ఇప్పటివరకు విద్యార్థులు రెన్యువల్ కోసం ప్రత్యేక కౌంటర్లకు వెళ్లాల్సి వచ్చింది. ప్రతిపాదిత స్మార్ట్ కార్డు వ్యవస్థ అమలులోకి వస్తే, వీటిని డిజిటల్‌గా రీచార్జ్ చేసుకోవచ్చు. ఇకపోతే, పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లో అమలులో ఉన్న స్మార్ట్ కార్డు మోడళ్లను ఆర్టీసీ అధికారులు పరిశీలిస్తున్నారు. ఇప్పటికే బెంగళూరు, ముంబై, లక్నో వంటి మహానగరాల్లో ఈ సౌకర్యం అందుబాటులో ఉందని తెలుసుకున్న టీజీఎస్ ఆర్టీసీ అధికారులు రాష్ట్రంలోనూ స్మార్ట్ కార్డులను ప్రవేశపెట్టాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఇతర రాష్ట్రాల్లో ఉన్న పద్ధతిని, అక్కడ స్మార్ట్ కార్డులు మంజూరు చేసే విధానాన్ని అధ్యయనం చేయనుంది. . ఎప్పటి నుంచి అంటే? అధ్యయనం చేసిన తర్వాత... ఆ యా రాష్ట్రంలో సమగ్ర అధ్యయనం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న ఉత్తమ పద్ధతులను గుర్తించి, తెలంగాణలో ప్రయాణికులకు అనుకూలంగా అమలు చేయాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం రాబోయే నెలల్లో దశలవారీగా ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. ప్రస్తుతం మహాలక్ష్మి పథకం కింద ఉచితంగా ప్రయాణించడానికి మహిళలు తమ ఆధార్ కార్డులు చూపించాల్సి వస్తోంది. స్మార్ట్ కార్డులు ప్రవేశిస్తే ఈ ధృవీకరణ అవసరం ఉండదు. దీంతో ప్రతిరోజూ ఆర్టీసీ బస్సులు వినియోగించే లక్షలాది మహిళలకు మరింత సౌలభ్యం కలుగుతుందని భావిస్తున్నారు. ఇతర రాష్ట్రాల నమూనాలను పూర్తిగా అధ్యయనం చేసిన తర్వాతే స్మార్ట్ కార్డుల రూపకల్పన పై టీజీ ఆర్టీసీ తుది నిర్ణయం తీసుకోనుం




# నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : భాగం హేమంతరావు

బోనకల్లు, సెప్టెంబర్ 13 : అకాల వర్షాల వల్ల నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భాగం హేమంతరావు డిమాండ్ చేశారు. ?శనివారం మండలంలోని గోవిందాపురం(ఎల్) గ్రామంలో దెబ్బతిన్న పత్తి పంటలను సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ.. ఈ సంవత్సరం అధిక వర్షాల కారణంగా తెలంగాణలో అనేక ప్రాంతాల్లో, ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడులు పెట్టి పంట చేతికొచ్చే సమయానికి అధిక వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయినట్లు తెలిపారు. సాధారణంగా ఎకరాకు 15 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా, ఇప్పుడు కేవలం ఒకటి లేదా రెండు క్వింటాళ్లకు మించి వచ్చే పరిస్థితి లేదన్నారు. వర్షాల వల్ల పత్తి చెట్లు ఏపుగా పెరిగినా, కాయలు కుళ్లిపోవడంతో రైతులు అయోమయ స్థితిలో ఉన్నట్లు తెలిపారు. కౌలు రైతులే వ్యవసాయం చేస్తున్నారని, వారు ముందుగానే కౌలు చెల్లించి, అప్పులు చేసి పెట్టుబడులు పెట్టారన్నారు. అకాల వర్షాలతో కౌలు రైతులు అత్యధికంగా నష్టపోయారు, చాలా మంది ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి చేరుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ?కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని ఎత్తివేయడం కూడా రైతులకు నష్టాన్ని కలిగిస్తోందని, తెలంగాణలో 18 లక్షల హెక్టార్లలో పత్తి సాగు చేసినట్లు వెల్లడించారు. మొత్తం రైతులు అప్పులపాలై తీవ్ర నష్టాల్లో ఉన్నారని, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని నష్టపోయిన రైతులకు, కౌలు రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ?ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి జక్కుల రామారావు, సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, రైతులు పుచ్చకాయల తిరుపయ్య, గోళ్ల కన్నయ్య, చింతలచెర్వు మాదారయ్య, కౌలు రైతులు పాల్గొన్నారు.



# దారిదోపిడి కేసులో ఏడుగురు అరెస్టు

రంగారెడ్డి,శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగిన దారిదోపిడి కేసు ను పోలీసులు ఛేదించారు. దోపిడీకి పాల్పడ్డ ఏడుగురు నిందితులను జడ్చర్ల లో అదుపులోకి తీసుకున్నారు. వ్యాపారి కారు డ్రైవరు మధు నే ప్రధాన సూత్రధారి గా తేల్చారు. 40 లక్షల రూపాయల నగదు తో పారిపోతుండగా కారు పల్టీ కొట్టింది. దాంతో నిందితులు 31. 5 లక్షలను తీసుకుని.. 8.5 లక్షల రూపాయలను అక్కడే వదిలి వెళ్లిపోయారు. మేడ్చల్ జిల్లా కీసర కు చెందిన స్టీల్ వ్యాపారి రాకేష్ కు వికారాబాద్ లో 40 లక్షల రూపాయలు రావాల్సి ఉండగా, డ్రైవర్ మధు ను తన దగ్గర పనిచేసే వర్కర్ సాయిబాబా నీ వికారాబాద్ పంపాడు. మధు ప్లాన్ ప్రకారం వికారాబాద్ నుంచి డబ్బులు తెస్తుండగా శంకర్ పల్లి పీ ఎస్ పరిధిలో నిందితులు కారును ఢీ కొట్టి డబ్బులు తీసుకెళ్లిపోయారు. కొంత దూరం వచ్చాక నిందుతుల కారు పల్టీ కొట్టింది.. అక్కడి నుంచి మరో కారు లో పారిపోయారు.

# ఎక్కువగా నీరు తాగుతున్నారా? అధిక హైడ్రేషన్ ఎంత ప్రమాదమంటే..



ఆరోగ్యంగా ఉండటానికి, రోజంతా పుష్కలంగా నీరు తాగడం మంచిది . కానీ, ఎక్కువ నీరు తాగడం.. శరీరానికి చాలా తక్కువ నీరు తాగినంత ప్రమాదకరమని మీకు తెలుసా? ఇటీవల, ఎక్కువ నీరు తాగడం వల్ల శరీరంలోని ఎలక్ట్రోలైట్ల సమతుల్యత దెబ్బతింటుందని, ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగిస్తుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరించారు. శరీర అవసరాల కంటే ఎక్కువగా నీరు తాగడం వల్ల మూత్రపిండాలపై ఒత్తిడి పెరుగుతుందని, మెదడుపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని నిపుణులు వివరించారు.

నీరు తాగడం ఎందుకు ముఖ్యం ?శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచడానికి నీరు చాలా ముఖ్యం. ఇది విషాన్ని బయటకు పంపడంలో, జీర్ణక్రియను సరిగ్గా నిర్వహించడంలో, చర్మాన్ని ప్రకాశవంతంగా మార్చడంలో సహాయపడుతుంది. కానీ, మనం అవసరమైన దానికంటే ఎక్కువ నీరు తాగినప్పుడు, శరీరంలో సోడియం స్థాయి తగ్గుతుంది. దీనిని వైద్య పరిభాషలో హైపోనాట్రేమియా అంటారు. దీని వల్ల అలసట, మైకము, తలనొప్పి వంటి లక్షణాలు కనిపించవచ్చు.

ఎంత నీరు తాగడం మంచిది ?

ఒక వ్యక్తి ఎంత నీరు తాగాలి అనేది అతని వయస్సు, బరువు, కార్యాచరణ, వాతావరణం మీద ఆధారపడి ఉంటుంది. సాధారణంగా, ఒక రోజుకు 2.5 నుండి 3 లీటర్ల నీరు సరిపోతుందని భావిస్తారు. కానీ ఎవరైనా ఎక్కువగా చెమటలు పడుతుంటే లేదా చాలా చురుకుగా ఉంటే , అతనికి కొంచెం ఎక్కువ అవసరం కావచ్చు. శీతాకాలంలో లేదా తక్కువ చురుకుగా ఉన్నవారికి తక్కువ నీరు అవసరం.

ఎక్కువ నీరు తాగడం వల్ల కలిగే నష్టాలు

మూత్రపిండాలపై ఒత్తిడి: అధిక నీరు మూత్రపిండాలను మరింత కష్టపడి పనిచేసేలా చేస్తుంది.

రక్తపోటు అసమతుల్యత: అధిక హైడ్రేషన్ వల్ల ఎలక్ట్రోలైట్ అసమతుల్యత కారణంగా రక్తపోటు హెచ్చుతగ్గులకు కారణమవుతుంది.

మెదడుపై ప్రభావం: పరిశోధన ప్రకారం, అదనపు నీరు మెదడు కణాలను ఉబ్బి , తలనొప్పి, గందరగోళానికి కారణమవుతుంది.

మీరు ఎక్కువగా నీరు తాగుతున్నారని ఏ సంకేతాల ద్వారా అర్థం చేసుకోగలరు?

తరచుగా మూత్రవిసర్జన

చేతులు, కాళ్ళలో వాపు

నిరంతర అలసట లేదా తలతిరగడం

తలలో భారంగా అనిపించడం

ఆరోగ్యకరమైన రీతిలో నీరు తాగడానికి చిట్కాలు

బలవంతంగా కాకుండా, దాహం వేసినప్పుడు మాత్రమే నీరు తాగాలి ఒకేసారి ఎక్కువ నీరు తాగకండి, రోజంతా కొద్ది కొద్దిగా తాగండి . అతిగా తాగకుండా ఉండండి.

# జ్వరం వచ్చినప్పుడు కాఫీ ఎందుకు తాగకూడదు?



మారుతున్న వాతావరణం కారణంగా సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం రోజురోజుకూ పెరుగుతోంది. అందువల్ల, చాలా మందికి జ్వరం, జలుబు వంటి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. జ్వరం వచ్చినప్పుడు, సహజంగానే ఏమీ తినాలని అనిపించదు, కాబట్టి ఈ సమయంలో చాలా మంది టీ లేదా కాఫీ తాగాలని అనుకుంటారు. అయితే, జ్వరం వచ్చినప్పుడు కాఫీ తాగవచ్చా? కాఫీ తాగితే ఏమవుతుంది? దీని గురించి నిపుణులు ఏమంటున్నారు? అనే విషయాలను తెలుసుకుందాం.కాఫీ తాగవచ్చా?జ్వరం వచ్చినప్పుడు, శరీరం సహజంగానే అలసిపోతుంది. ఈ సమయంలో మీ శరీరానికి విశ్రాంతి అవసరం. అలాంటప్పుడు కాఫీ తాగితే, దానిలోని కెఫిన్ శరీరాన్ని అప్రమత్తంగా ఉంచుతుంది. కాఫీ, టీ వంటి పానీయాలు తాగడం వల్ల శరీరంపై వ్యతిరేక ప్రభావం ఉంటుంది. ఈ కాఫీలోని కెఫిన్ నిద్ర పట్టకుండా చేస్తుంది. ఇది శరీరంలో డీహైడ్రేషన్‌కు కూడా కారణమవుతుంది. ఆరోగ్యం క్షీణించినప్పుడు, హైడ్రేషన్‌ను నిర్వహించడం చాలా ముఖ్యం. ఈ కారణంగా, జ్వరంగా ఉన్నప్పుడు కాఫీ తాగడం మంచిది కాదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.జ్వరం వచ్చినప్పుడు విశ్రాంతి తీసుకోవడం, నిద్రను ప్రోత్సహించే పోషకమైన ఆహారాన్ని తినడం చాలా ముఖ్యం. సులభంగా జీర్ణమయ్యే ఆహారాలు తినడం, గోరువెచ్చని నీరు లేదా గంజి తాగడం అలవాటు చేసుకోండి. వీలైనంత వరకు కెఫిన్ ఉన్న పానీయాలను తీసుకోవడం మానుకోండి అని నిపుణులు అంటున్నారు.

# విదేశీ పళ్లు మంచివేనా..



మన మార్కెట్లలో విదేశీ ఆపిల్స్, విదేశీ జామపళ్ళు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ పండ్లలో పోషక విలువలు సాధారణంగానే ఉంటాయా? వీటిని తినడం వల్ల కలిగే లాభ నష్టాలు ఏమిటి?ఇటీవలి కాలంలో విదేశీ ఆపిల్స్, విదేశీ జామపళ్ళు మన మార్కెట్లలో ఎక్కువగా అమ్ముడవుతున్నాయి. చూడటానికి ఆకర్షణీయంగా, నిల్వకాలం ఎక్కువగా ఉండటం, సీజన్‌కి సంబంధం లేకుండా ఏ కాలంలోనైనా లభించడం వల్ల వీటిని ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. అన్ని పండ్లలానే ఈ పండ్లలో కూడా విటమిన్లు, ఖనిజాలు, పీచుపదార్థాలు, యాంటీఆక్సిడెంట్స్ లాంటి పోషకాలు ఉంటాయి.ఉదాహరణకు ఆపిల్‌లో విటమిన్ సి, పొటాషియం, ఫైబర్ ఎక్కువగా ఉండి రోగనిరోధక శక్తి పెంచుతుంది, జీర్ణక్రియ మెరుగుపరుస్తుంది. అలాగే జామలో విటమిన్ సి, విటమిన్ ఎ, ఫైబర్, పొటాషియం అధికంగా ఉండడం వల్ల కళ్ళ ఆరోగ్యం, చర్మం, జీర్ణక్రియ, గుండె ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. ఈ కారణంగా విదేశీ పండ్లు కూడా ఆరోగ్యానికి కొంతవరకు ప్రయోజనకరమే. రవాణా, కోల్డ్ స్టోరేజ్ కారణంగా సహజమైన రుచి, కొంతమేర పోషకాలు కూడా తగ్గిపోవడం సాధారణం. అందువల్ల విదేశీ పండ్లను తరచుగా తినడం కన్నా మన సీజనల్ స్థానిక పండ్లకు ప్రాధాన్యం ఇవ్వడం మంచిది. బొప్పాయి, అరటిపండు, నేరేడు, అంజీర, అల్బుకార, ద్రాక్ష, బత్తాయి, జామ, దానిమ్మ లాంటి పండ్లు తాజాగా లభించడంతో పాటు తక్కువ రసాయనాల వాడకం ఉంటాయి. ఇవి మన వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఉండటం వల్ల శరీరం సులభంగా జీర్ణించుకుంటుంది. విదేశీ పండ్లు అప్పుడప్పుడు తినవచ్చు కానీ స్థానిక సీజనల్ పండ్లకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం మరింత ప్రయోజనకరం.ఈ మధ్య కాలంలో వాపు గురించి ఎక్కువగా చర్చ జరుగుతోంది. వాపును తగ్గించే ఆహార పదార్థాల గురించి వివరించండి.– కోమలి, నర్సీపట్నంయాంటీఇన్‌ఫ్లమేటరీ ఫుడ్స్ అనేవి శరీరంలో వచ్చే వాపు తగ్గించడానికి సహా యపడే ఆహారాలు. శరీరానికి వాపు అనేది సహజ రక్షణ ప్రక్రియ. అయినా, అది ఎక్కువ కాలం కొనసాగితే కీళ్ల నొప్పులు, గుండె సమస్యలు, షుగర్, చర్మ సమ స్యలు లాంటి దీర్ఘకాలిక జబ్బులకు కారణమవుతుంది. ఇలాంటి సందర్భాల్లో ఆహారపు అలవాట్లలో మార్పు ముఖ్యం. సహజంగానే ఆకర్షణీయమైన వర్ణాల్లో ఉండే పండ్లు, కూరగాయల్లో యాంటీఇన్‌ఫ్లమేటరీ పదార్థాలు అధికంగా ఉంటాయి.జామ, ద్రాక్ష, దానిమ్మ, నారింజ లాంటి పండ్లు, పాలకూర, గోంగూర, టమాటా లాంటి ఆకుకూరలు, కూరగాయలు శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ తగ్గిస్తాయి. బాదం, ఆక్రోటు, అవిసె గింజలు, చియా సీడ్స్ లాంటి పప్పులు, విత్తనాలలో ఉండే విట మిన్ ఏ, విటమిన్ ఇన్‌ఫ్లమేషన్ తగ్గించేందుకు తోడ్పడతాయి. అల్లం, వెల్లుల్లిలాంటి మసాలాలలో సహజమైన శక్తిమంతమైన యాంటీఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. అదనంగా గ్రీన్ టీ, బ్లాక్ కాఫీ కూడా ఉపయోగకరమని చెప్పవచ్చు. ఇలాంటివాటిని రోజూ ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరంలోని వాపు, కీళ్ల నొప్పులు తగ్గి, గుండె ఆరోగ్యం మెరుగవ్వడంతో పాటు మధుమేహం, ఊబకాయం వంటి సమస్యలు వచ్చే అవకాశం తగ్గుతుంది.ఉప్పు లేని ఆహారాన్ని ఊహించలేం. ఆహార పదార్థాల్లో ఉప్పునకు బదులుగా వేరే ఏదైనా ఉపయోగించవచ్చా?– లక్ష్మణ్, కాకినాడమన రోజువారీ ఆహారంలో ఉప్పు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. కానీ అవసరానికి మించి ఎక్కువగా ఉప్పు తీసు కోవడం వల్ల రక్తపోటు, గుండె, కిడ్నీ తదితర జబ్బులు వచ్చే అవకాశం ఉంది. అయితే ఉప్పును పూర్తిగా మానేయడం చాలా మందికి కష్టం, ఎందుకంటే రుచి తగ్గినట్టు అనిపిస్తుంది. అయితే ఉప్పు రుచి తగ్గినప్పుడు దానికి బదులుగా వంటకాల్లో నిమ్మరసం, వెనిగర్, టమాటా రసంలాంటి పదార్థాలు వేస్తే ఆహారానికి పులుపు రుచి వస్తుంది. అలాగే కొత్తిమీర, పుదీనా, తులసి ఆకులు, కరివేపాకు లాంటివి ఆహారానికి సహజమైన సువాసన, రుచిని ఇస్తాయి. అల్లం, వెల్లుల్లి, మిరియాలు, జీలకర్ర, మిర్చి పొడి, దాల్చిన చెక్క లాంటి మసాలాలు కూడా వంటకానికి ప్రత్యేకమైన రుచిని ఇస్తాయి.వీటిని సరైన మోతాదులో వాడితే ఉప్పు తగ్గించినా ఆహారం రుచి తగ్గదు. అంటే, ఉప్పును పూర్తిగా మానేయక పోయినా, దాని వినియోగాన్ని తగ్గించడం కోసం సహజమైన రుచి కలిగించే పదార్థాలు వాడవచ్చు. ఇలా చేస్తే ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. ఆహారాన్ని వండేప్పుడే ఉప్పు వెయ్యకుండా తినేముందు కొద్ది మోతాదులో ఉప్పు చల్లుకొని తినడం వల్ల రోజూ తీసుకొనే ఉప్పు పరిమాణాన్ని నియంత్రించొచ్చు.

# బీపీ తక్కువగా.. బ్లడ్ షుగర్ ఎక్కువగా ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించండి.. లేకపోతే..



డయాబెటిస్ అనగానే మనలో చాలా మందికి రక్తంలో అధిక చక్కెర స్థాయిలు గుర్తొస్తాయి. కానీ ఇలాంటి వాళ్లల్లో ఒక్కోసారి బీపీ తక్కువయ్యే ప్రమాదం కూడా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఈ రెండింటి కాంబో ప్రమాదాల ముప్పును పెంచుతుందని హెచ్చరిస్తున్నారు. రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడానికి, బీపీ తగ్గడానికి వెనక కొన్ని కీలక మార్పులు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు షుగర్ లెవెల్స్ పెరిగినప్పుడు..సాధారణంగా రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగినప్పుడు శరీరం.. ఈ అదనపు చక్కెరను వదుల్చుకునేందుకు ప్రయత్నిస్తుంది. దీంతో మూత్ర విసర్జన ఎక్కువవుతుంది. ఈ క్రమంలో శరీరం నుంచి అధికంగా నీరు బయటకుపోతుంది. ఈ క్రమంలో రక్తంలో కూడా నీరు తగ్గి బీపీ తగ్గుతుంది. చివరకు రోగులు డీహైడ్రేషన్ బారిన పడతారని వైద్యులు చెబుతున్నారు. శరీరానికి, మెదడుకు ఆక్సిజన్, ఇతర పోషకాలు అందక రోగులు నిరసనపడతారు. కొందరిలో తలతిరుగుతున్నట్టు అనిపించడం, నీరసం, చూపు మసకబారినట్టు ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇలాంటి సందర్భాల్లో కొందరు మూర్ఛపోతారు కూడా డయాబెటిస్ రోగుల్లో కొందరికి అటానమిక్ న్యూరోపతి అనే మరో సమస్య కూడా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఈ సమస్య ఉన్న వాళ్లల్లో నాడులు దెబ్బతిని బీపీపై నియంత్రణ తగ్గుతుంది. ఇలాంటి సందర్భాల్లో అకస్మాత్తుగా లేచినా, కూర్చొన్నా బీపీలో మార్పులు వచ్చి తలతిరగటం, మూర్ఛపోవడం వంటి సమస్యలు ఉంటాయి. వృద్ధుల్లో ఇలాంటి సమస్యలు ఉంటే వారు కింద పడి ఎముకలు విరిగే ప్రమాదం కూడా ఎక్కువవుతుంది ఇది గుండె, ఇతర అవయవాలపై కూడా ప్రభావం చూపిస్తుంది. కాబట్టి, డయాబెటిక్ రోగులు బీపీ నియంత్రణ కోసం తగినంత నీరు తాగాలి. నిత్యం, బీపీ, చక్కెర స్థాయిలపై ఓ కన్నేసి ఉంచాలి. సడెన్‌గా లేవడం, కూర్చోవడం వంటివి చేయకూడదు. రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగి, బీపీ పడిపోయి తలతిరుగుతున్నట్టు, మూర్ఛపోతున్నట్టు అనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని నిపుణులు చెబుతున్నారు.

# బీ కేర్ ఫుల్.. ఈ అలవాట్లు జీర్ణవ్యవస్థను నాశనం చేస్తాయి


జీర్ణవ్యవస్థ అనేది ఆహారాన్ని శరీరం ఉపయోగించుకోగల పోషకాలుగా విడగొట్టే అవయవాల సమూహం. ఇది నోరు, ఆహార వాహిక, జీర్ణాశయం, చిన్నపేగు, పెద్దపేగు వంటి భాగాలను కలిగి ఉంటుంది, ఇవి ఆహారాన్ని జీర్ణం చేసి, పోషకాలను గ్రహించి, వ్యర్థాలను విసర్జించడానికి సహాయపడతాయి. కానీ, జీర్ణవ్యవస్థ చెడిపోవడం వల్ల మనం చాలా సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. అయితే, మన అలవాట్లలో ఏది జీర్ణవ్యవస్థ చెడిపోవడానికి కారణమవుతుందో ఇప్పుడు తెలుసుకుందాం..జంక్ ఫుడ్‌సక్రమంగా తినకపోవడం వల్ల జీర్ణవ్యవస్థ బలహీనపడి జీర్ణక్రియ లేదా గ్యాస్ వంటి సమస్యలు వస్తాయి. సమయానికి తినకపోవడం వల్ల కడుపులో భారం, అసౌకర్యం కలుగుతుంది. జంక్ ఫుడ్, వేయించిన ఫుడ్, ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తినడం వల్ల జీర్ణక్రియ మందగిస్తుంది. ఉబ్బరం లేదా మలబద్ధకం వంటి సమస్యలు వస్తాయి. ఇది దీర్ఘకాలంలో తీవ్రమైన జీర్ణ సమస్యలను కలిగిస్తుంది.ఆహారం తినకపోడంరాత్రి పడుకునే ముందు ఆహారం తినడం వల్ల కడుపులో జీర్ణక్రియ సరిగ్గా జరగదు. ఆమ్లత్వం పెరుగుతుంది. ఇది నిద్రకు భంగం కలిగిస్తుంది. కడుపులో మంటను కలిగిస్తుంది.నూనె అధికంగా తీసుకోవడంనూనె, సుగంధ ద్రవ్యాలు అధికంగా తీసుకోవడం వల్ల గుండెల్లో మంట, గ్యాస్, అజీర్ణం పెరుగుతాయి. ఈ అలవాటును పదే పదే కొనసాగించడం వల్ల జీర్ణవ్యవస్థ బలహీనపడి కడుపు వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది.




నీరు లేకపోవడంనీరు లేకపోవడం వల్ల ఆహారం సరిగ్గా జీర్ణం కాదు. మలబద్ధకం వంటి సమస్యలు వస్తాయి. రోజంతా తగినంత నీరు తాగకపోవడం వల్ల ఉబ్బరం, కడుపులో అసౌకర్యం కలుగుతుంది.ఒత్తిడి, ఆందోళనఅధిక ఒత్తిడి, ఆందోళన జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపుతాయి. దీని కారణంగా కడుపు నొప్పి, ఆకలి లేకపోవడం, గ్యాస్ వంటి సమస్యలు సర్వసాధారణం అవుతాయి.వ్యాయామం చేయకపోవడంకూర్చోవడం, వ్యాయామం చేయకపోవడం వల్ల జీర్ణక్రియ మందగిస్తుంది. ఇది బరువు పెరగడానికి దారితీయడమే కాకుండా మలబద్ధకం, కడుపులో భారం వంటి సమస్యలను కూడా కలిగిస్తుంది.

# ఇలాంటి వాళ్లకు రాత్రి పూట గుండె పోటు రిస్క్ రెట్టింపు.. ఎందుకో వివరించిన డాక్టర్

రాత్రి పూట గుండె పోటు రిస్క్ పెరుగుతుందా? అంటే అవుననే అంటున్నారో డాక్టర్. ఇందుకు గల కారణాలను కూడా వెల్లడించారు. డా. డిమిట్రీ యారనావ్ అనే కార్డియాలజిస్టు సోషల్ మీడియాలో ఈ విషయాలను వెల్లడించారు. ముఖ్యంగా ఎటువంటి ట్రీట్‌మెంట్ తీసుకోని బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తుల్లో ఈ ముప్పు రాత్రి వేళ రెండింతలు అవుతుందని వివరించారు. సమయానికి ఈ ఔషధాలు తీసుకోని వాళ్లల్లో కూడా రాత్రి వేళ ఈ ముప్పు పెరుగుతుందని తెలిపారుడా. డిమిట్రీ తెలిపిన దాని ప్రకారం, హార్ట్ ఎటాక్ అకస్మాత్తుగా వస్తుందని అనుకుంటే పొరపాటు పడ్డట్టే. గుండె పోటు రిస్క్ అత్యధికంగా తెల్లవారుజామున ఉంటుంది. ఈ సమయంలో ఒంట్లో కార్టిసాల్ హార్మోన్ పతాకస్థాయికి చేరుతుంది. రక్తనాళాలు కుంచించుకుపోయి బీపీ పెరుగుతుంది. బీపీ రోగులకు ఇలాంటి పరిస్థితుల్లో ముప్పు మరింతగా పెరుగుతుంది. బీపీ మందులు సరైన సమయంలో తీసుకోకపోయినా, లేక మందులు వేసుకోవడం మర్చిపోయినా తెల్లవారుజామున హార్ట్ ఎటాక్ ముప్పు మరింత ఎక్కువగా అవుతుంది షుగర్ వ్యాధి నియంత్రణలో లేని వారిలో రక్తనాళాల్లో పేరుకున్న ప్లాక్స్ ఈ సమయంలో ప్రాణాంతకంగా మారుతాయి.నిపుణులు చెప్పేదాని ప్రకారం, బీపీ ఔషధాలను ఉదయం పూట కంటే రాత్రివేళ తీసుకుంటే బెనిఫిట్ మరింత ఎక్కువగా ఉంటుందట. స్పెయిన్‌లో సుమారు 19 వేల పేషెంట్లపై జరిగిన అధ్యయనంలో ఈ విషయాన్ని గుర్తించారు. ఈ అధ్యయనం ప్రకారం, రాత్రివేళ బీపీ మందులు తీసుకునే వారిలో గుండె పోటు సంబంధిత మరణం ముప్పు ఏకంగా సగానికి తగ్గిందట.






# 'ఓజీ'.. పవన్ కళ్యాణ్ ప్లాన్ ఇలా..



టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఓజీసినిమా రిలీజ్ కు రంగం సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. ముంబై బ్యాక్ డ్రాప్ తో గ్యాంగ్ స్టర్ డ్రామాగా గ్రాండ్ గా రూపొందుతున్న ఆ సినిమాలో పవన్ పవర్ ఫుల్ రోల్ లో కనిపించనున్నారు. ఓజాస్ గంభీరగా ఓజీలో సందడి చేయనున్నారు. అయితే ఓజీతో పవర్ బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంటారని అంతా ఇప్పటికే ఫిక్స్ అయ్యారు. ఎందుకంటే సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. వేరే లెవెల్ లో హైప్ క్రియేట్ అయ్యి ఉంది. దీంతో పవన్ ఖాతాలో హిట్ పక్కా అని అంటున్నారు. రీసెంట్ గా హరిహర వీరమల్లుతో నిరాశపరిచిన ఆయన.. ఇప్పుడు కంబ్యాక్ ఇస్తారని చెబుతున్నారు. విష్ణు పోస్ట్ చూశారా? అదే సమయంలో వీరమల్లు మూవీకి తనవంతుగా ప్రమోట్ చేసిన ఆయన.. ఇప్పుడు ఓజీ విషయంలో ఏం చేస్తారోనని అంతా మాట్లాడుకుంటున్నారు. ముఖ్యంగా సినిమాపై ఇప్పటికే భారీ హైప్ ఉండగా.. పవన్ ప్రమోషన్స్ లో పాల్గొంటే ఇంకా పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. అయితే ఇప్పటికే మేకర్స్ తో పవన్ మాట్లాడారట. తాను మూడు రోజుల పాటు సినిమాను ప్రమోట్ చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో మేకర్స్.. ప్రణాళిక సిద్ధం చేసినట్లు సమాచారం. అయితే మేకర్స్.. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ తో పాటు గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ ను ప్లాన్ చేస్తున్నారు. దీంతో ట్రైలర్ లాంఛ్ కు పవన్ అటెండ్ అవుతారని తెలుస్తోంది. ప్రీ రిలీజ్ ఈవెంట్ కు డౌటేనని టాక్. అయితే ఆ ఈవెంట్ కు మెగాస్టార్ చిరంజీవి వస్తారని వార్తలు వస్తున్నాయి. అదే సమయంలో మీడియాకు వరుస ఇంటర్వ్యూలను పవన్ ఇవ్వనున్నారని ప్రచారం జరుగుతోంది. వీరమల్లు టైమ్ లో కూడా అనేక మీడియాలతో మాట్లాడారు. ఇప్పుడు కూడా అలాగే చేయనున్నారని టాక్ వినిపిస్తోంది. కానీ ప్రణాళిక గురించి బయటకు రాలేదు. కాగా, ఓజీ విషయానికొస్తే.. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాను డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై డీవీవీ దానయ్య భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. తమన్ మ్యూజిక్ అందిస్తుండగా.. యంగ్ బ్యూటీ ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్ గా నటిస్తున్నారు. శ్రియా రెడ్డి, అర్జున్ దాస్, సిరి లెళ్ల తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. దసరా కానుకగా సెప్టెంబర్ 25వ తేదీన గ్రాండ్ గా రిలీజ్ కానుందీ చిత్రం.



# ఓటీటీలోకి వచ్చేసిన అనుపమ 'పరదా'..

అనుపమ పరమేశ్వరన్.. మలయాళ బ్యూటీగా పేరు సొంతం చేసుకున్న ఈమె.. ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన 'అ ఆ' సినిమాతో తొలిసారి తెలుగు ప్రేక్షకులను పలకరించింది. మొదటి సినిమాతోనే మంచి విజయం అందుకున్న ఈమె.. ఆ తర్వాత 'శతమానం భవతి' సినిమాతో హీరోయిన్ గా నిలదొక్కుకుంది. అదే సమయంలో.. 'రంగస్థలం' లో హీరోయిన్గా అవకాశం ఇచ్చినా కాదనుకుంది అనే రూమర్లను ఎదుర్కొన్న ఈమె.. వీటి కారణంగా ఆరు నెలల పాటు అవకాశాలు కూడా కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం తెలిసిందే. ఇక అవన్నీ రూమర్స్ అని తనను ఎవరు సంప్రదించలేదని.. ఇటీవల తాను నటించిన పరదా సినిమా ప్రమోషన్స్ లో అసలు నిజం చెప్పింది. సైలెంట్ గా ఓటీటీలోకి వచ్చేసిన అనుపమ పరదా.. ఇకపోతే వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న ఈమె ప్రస్తుతం 'కిష్కింధపురి' అనే హారర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా నటించిన ఈ సినిమా ఇప్పుడు పాజిటివ్ టాక్ తో దూసుకుపోతోంది. ఇదిలా ఉండగా మరొకవైపు అనుపమ నటించిన మరో చిత్రం 'పరదా'. లేడీ ఓరియంటెడ్ స్టోరీతో వచ్చిన ఈ సినిమా థియేటర్లలో ప్రేక్షకులను పెద్దగా మెప్పించలేదు. కానీ ఇప్పుడు సైలెంట్ గా ఓటీటీలోకి స్ట్రీమింగ్ కి వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్..



అసలు విషయంలోకి వెళ్తే.. ఫిమేల్ సెంట్రిక్ మూవీగా వచ్చిన పరదా తన కెరియర్ లోనే బెస్ట్ మూవీ అని అనుపమ తెలిపింది. అలా ఆగస్టు 22న థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా మిక్స్డ్ టాక్ ను సొంతం చేసుకుంది. ఇప్పుడు థియేటర్లోకి వచ్చిన మూడు వారాలలోపే ఓటీటీలోకి రావడం గమనార్హం. అమెజాన్ ప్రైమ్ లో తెలుగు, మలయాళం వెర్షన్లలో స్ట్రీమింగ్ అవుతోంది. థియేటర్లలో ప్రేక్షకులను ఏమాత్రం మెప్పించలేకపోయిన ఈ సినిమా కనీసం ఓటీటీ లోనైనా మెప్పిస్తుందేమో చూడాలి.

# ఆడవాళ్లు రిస్క్ తీసుకోవాల్సిందే!

: కెరీర్ గురించి మాట్లాడిన ప్రతీ సారీ టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత అందరిలోనూ ఆసక్తిని కలిగిస్తూ ఉంటారు. సినీ ఇండస్ట్రీలో 15 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సమంత తాజాగా ఓ వీడియోను షేర్ చేస్తూ ఆ వీడియోలో పలు ఇంట్రెస్టింగ్ విషయాల గురించి ప్రస్తావించారు. సమంత తన కెరీర్లో ఎన్నో సక్సెస్‌లు, ఫెయిల్యూర్లు, కష్టాలు, సవాళ్లు ఎదుర్కొని స్ట్రాంగ్ గా నిలిచారు. స్టార్‌డమ్ పర్మినెంట్ కాదు అయితే తాజాగా సమంత షేర్ చేసిన వీడియోలో తన కెరీర్లో కొత్త ఛాప్టర్ మొదలైందని, ఆ జర్నీ ద్వారా ఇతరులకు స్ఫూర్తిని ఇవ్వాలని తాను కోరుకుంటున్నట్టు చెప్పారు. స్టార్‌డమ్ అనేది పర్మినెంట్ కాదని, నటీనటుల లైఫ్ లో నేమ్, ఫేమ్ కొంత కాలం మాత్రమే ఉంటాయని, ఒకానొక దశలో ఆడియన్స్ కొత్త మొఖాలను స్వాగతిస్తూ, కొత్త తరహా కథలపై ఇంట్రెస్ట్ చూపిస్తారన్నారు. నా సక్సెస్ ఎంతో మందికి ఆదర్శం ఆ టైమ్ ను గుర్తించి, తమను తామెలా మార్చుకుని, తమ ఎఫెక్ట్ ను సమాజంపై ఎలా చూపిస్తారనేదే అసలైన సక్సెస్ అని సమంత చెప్పారు. ఇండస్ట్రీలో హీరోయిన్ల జర్నీ ఎక్కువ కాలం ఉండదని, అవకాశాలు కూడా చాలా తక్కువగానే వస్తాయని చెప్పిన మాట ఆమె సొంత అనుభవంతో చెప్పినదే. అయినప్పటికీ, తాను అందుకున్న సక్సెస్‌లు ఎంతోమంది ఆదర్శంగా నిలుస్తాయని సమంత చెప్పారు. అలాంటి వాళ్లే సక్సెస్ అవుతారు స్టార్ గా ఉన్నప్పుడు కొందరికి స్ఫూర్తిగా ఉండటం, కనీసం ఒకరికి అయినా



మార్గదర్శకురాలిగా ఉండగలగడం నిజమైన సంతృప్తినిస్తుందని సమంత పేర్కొన్నారు. ప్రతీ మహిళా ధైర్యంగా ముందుకు అడుగు వేయాలని, ఏ విషయంలోనైనా ఎలాంటి భయం లేకుండా రిస్క్ తీసుకునే మహిళలే సక్సెస్ అవుతారని తాను కచ్చితంగా చెప్పగలనని అంటున్నారు సమంత. దూరదృష్టి, కెరీర్ పై ప్లానింగ్ ఉన్న ప్రతీ మహిళా బయటకు వచ్చి తన ఆలోచనలను షేర్ చేసుకోవాలని, ప్రస్తుత ప్రపంచం వారి లీడర్‌షిప్‌నే కోరుకుంటుందని సమంత చెప్పారు. ఓ వైపు సినిమాల్లో హీరోయిన్ గా నటిస్తూనే మరోవైపు ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పేరిట సొంత బ్యానర్ ను స్థాపించిన సమంత, మొదటి సినిమాగా శుభం ను నిర్మించి మంచి హిట్ ను అందుకున్నారు.




# 'లిటిల్ హార్ట్స్' 500ఐ+.. బాబోయ్ ఏంటి ఈ రచ్చ!




: పెద్ద సినిమాలతో కలిసి విడుదలైన చిన్న సినిమా 'లిటిల్ హార్ట్స్'. ఘాటీ, మదరాసి సినిమాల కారణంగా మొదటి రోజు పెద్దగా జనాలు ఈ సినిమా గురించి మాట్లాడిందే లేదు. కానీ ఎప్పుడైతే సినిమా విడుదలై పాజిటివ్ టాక్ మొదలైందో, సోషల్ మీడియాలో సినిమా గురించి మౌత్ టాక్ ప్రారంభం అయిందో వసూళ్లు పెరుగుతూ వచ్చాయి. సినిమాకు చేసిన విభిన్న ప్రచారం కారణంగా పెద్ద సినిమాల మధ్య కూడా సేఫ్‌గానే రిలీజ్ అయింది. మొదటి రోజు దాదాపుగా రూ. 1.35 కోట్ల వసూళ్లు రాబట్టింది. అంతా కొత్తవారే అయినప్పటికీ ఆ స్థాయి వసూళ్లు రాబట్టడం చాలా గొప్ప విషయం. రెండో రోజు దాదాపుగా డబుల్ వసూళ్లు వచ్చాయి. వీక్ డేస్ అని కూడా వదిలి పెట్టకుండా చాలా చోట్ల హౌస్ ఫుల్ కావడంతో పాటు, చాలా థియేటర్ లు 80 శాతం కు మించి ఆక్యుపెన్సీ సాధించాయి. మొదటి వారం పూర్తి అయ్యేప్పటికి ఈ సినిమా రూ. 22 కోట్లు రాబట్టిందని చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్నారు.. బుక్ మై షో లో 5 లక్షల టికెట్లు బుక్ తాజాగా ఈ సినిమా బుక్ మై షో ద్వారా ఏకంగా 5 లక్షల టికెట్లు అమ్ముడు పోయాయి అంటూ అధికారికంగా ప్రకటించారు. చిన్న సినిమాకు బుక్ మై షో ద్వారా ఈ స్థాయిలో టికెట్లు బుక్ కావడం అనేది చాలా అరుదుగా జరుగుతూ ఉంటుంది. చిన్న సినిమాలకు మంచి టాక్ వచ్చినా థియేటర్ కు వెళ్లి టికెట్లు తీసుకుని సినిమాను చూడటం పరిపాటిగా వస్తూ ఉంటుంది. కానీ లిటిల్ హార్ట్స్ సినిమాకు మాత్రం వారం రోజుల్లోనే కేవలం బుక్ మై షో ద్వారా 5 లక్షల టికెట్లు అమ్ముడు పోయాయి, ఇతర ప్లాట్ ఫామ్ ద్వారా, థియేటర్ విండో వద్ద మరో అయిదు లక్షలు, అంతకు మించి టికెట్లు అమ్ముడు పోయి ఉంటాయి. ఈ రచ్చ చూస్తూ ఉంటే మామూలుగా లేదు అని బాక్సాఫీస్ వర్గాల వారు కూడా బుర్ర గోక్కుంటున్నారట. ఈ లెక్కలు ప్రస్తుతం చిత్ర యూనిట్ సభ్యులకు మరింత బూస్ట్‌ను ఇస్తున్నాయి. అంతే కాకుండా ప్రేక్షకుల్లో చూడాలనే ఆసక్తిని సైతం రేకెత్తిస్తోంది. కనీసం ఇక్కడైనా మెప్పిస్తుందా? లిటిల్ హార్ట్స్ సినిమాకు రెండో వారంలో మరిన్ని థియేటర్‌లు ఇది రెండు వారాలు నడిచి పోయే సినిమా కాదని, కనీసం నాలుగు నుంచి ఆరు వారాలు థియేటర్‌లో ఉండే సినిమా అని నిర్మాతలు, బయ్యర్లు అంటున్నారు. రాబోయే రోజుల్లో ఈ సినిమాను మరింత మందికి చేరువగా తీసుకు వెళ్లేందుకు గాను కొత్తగా మరికొన్ని థియేటర్లను యాడ్ చేయబోతున్నట్లు బన్నీ వాసు స్వయంగా చెప్పుకొచ్చాడు. మెట్రో నగరాలు, ముఖ్య పట్టణాల్లో ఎక్కువగా విడుదలైన ఈ సినిమా వచ్చే వారం నుంచి చిన్న పట్టణాలకు, మేజర్ గ్రామ పంచాయితీలకు సైతం ఈ సినిమా చేయబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. దాంతో సినిమా ఖచ్చితంగా భారీ వసూళ్లు నమోదు చేసే అవకాశాలు ఉన్నాయి అనేది చిత్ర యూనిట్ సభ్యుల నమ్మకం. ఈ వారం మిరాయ్, కిష్కింధాపురి సినిమాలు వచ్చాయి. ఈ రెండు సినిమాల ఫలితంతో సంబంధం లేకుండా లిటిల్ హార్ట్స్ సినిమా నడిచే అవకాశాలు ఉన్నాయి అంటున్నారు.

# చిన్నపాటి చెరువును తలపిస్తున్న మంత్రాలయం బస్టాండ్



మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయం ఆర్టీసీ బస్సు ప్రాంగణం వర్షపు నీటితో చిన్నపాటి చెరువులా మారింది. మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి బస్సు ప్రాంగణం కొంత భాగం నీటితో నిండిపోయింది. తద్వారా అటుగా వెళ్లాల్సిన ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. వర్షపు నీరు పోవడానికి సరైన డ్రైనేజ్ మార్గం లేకపోవడంతో ఈ సమస్య తలెత్తుతుందని స్థానికులు తెలిపారు. ఆర్టీసీ అధికారులు స్పందించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు



మంత్రాలయం(విజయసారథి):పేకాట స్థావరాలపై మంత్రాలయం పోలీసులు దాడులు నిర్వహించారు.

మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం వెనుక భాగంలో పేకాట ఆడుతున్నారని మంత్రాలయం పోలీసులకు సమాచారం వచ్చింది. మంత్రాలయం ఎస్సై శివాంజల్ తన సిబ్బందితో కలిసి పేకాట ఆడుతున్న వారిపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.28860 నగదును స్వాధీన పరచుకున్నారు. అనంతరం కేసు నమోదు చేశారు

# దేశానికి మణిహారం మణిపూర్

మెదటిపేజీ తరువాయి...

బావుంటుదని, మణిపుర్ ప్రజల వెంట భారత ప్రభుత్వం ఉందని మోడి స్పష్టం చేశారు. జాతుల మధ్య ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్‌పుర్ జిల్లాకు చేరుకున్నారు. అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా.. రెండేళ్ల తర్వాత మోడీ ఆ రాష్ట్రానికి వెళ్లారు. శరణార్థి శిబిరాల్లో ఉన్న చిన్నారులను పలకరించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఓ చిన్నారి కానుకగా ఇచ్చింది. రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు కేంద్రం కట్టుబడి ఉందని వారికి హామీ ఇచ్చారు. తర్వాత స్థానికంగా ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. 'మణిపుర్ ప్రకృతి ప్రసాదించిన కానుక. ఈ రాష్ట్ర ప్రజలకు తలవంచి నమస్కరిస్తున్నాను. ఇది సాహసవంతులు పుట్టిన నేల. మణిపుర్ లో కొండలు చాలా అందంగా ఉన్నాయి. పేరులో ఉన్న మణికి అర్థం.. ఈశాన్య రత్నమని. ఈ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకువస్తాం. ఇలాంటి అందమైన ప్రాంతంలో హింస చెలరేగింది. కొత్త ఉషస్సు ప్రారంభం కానుంది. ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకున్నారు. శాంతి చర్చలు మొదలయ్యాయి. నేను మీతో ఉ న్నాను. కేంద్రం మీ వెంటే ఉంటు-ందని హామీ ఇస్తున్నాను. ఈ రాష్ట్రం శాంతికి చిహ్నంగా మారాలని కోరుకుంటున్నాను అని మోదీ అన్నారు. వర్షాన్ని కూడా లెక్క చేయకుండా సభకు వచ్చిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.మెయిటీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న ప్రతిపాదనపై వచ్చిన వ్యతిరేకత 2023లో మణిపుర్‌ను హింసాత్మకంగా మార్చిన సంగతి తెలిసిందే. వారికి రిజర్వేషన్లు ఇవ్వొద్దని ఆదివాసీ తెగలు డిమాండ్ చేశాయి. మెయిటీ-లకు రిజర్వేషన్లు దక్కితే వారు తమ అటవీ ప్రాంతాల్లో ఆవాసాలు ఏర్పాటు-చేసుకోవడంతో పాటు- తమకు రావాల్సిన ఉద్యోగాల్లో వాటా తగ్గిపోతుందని వారు ఆందోళన చెందారు. ఆ నిరసనలకు చురాచంద్‌పుర్ కేంద్రమైంది. రాష్ట్రంలోని పలు అటవీ ప్రాంతాలను రిజర్వ్ ప్రాంతాలుగా ప్రకటించడంతో కొండలపై నివాసమున్నవారు ఆగ్రహం వ్యక్తంచేశారు. కనీసం పునరావాసం కల్పించ కుండా తమను తరలించడంపై నిరసన వ్యక్తంచేశారు. దీనికితోడు రిజర్వేషన్ల అంశం తెర పైకి రావడంతో నిరసనలు ఘర్షణ రూపం దాల్చాయి. ఆ క్రమంలో అమానవీయ ఘటనలు చోటుచేసుకున్నాయి. మణిపుర్‌లో చెలరేగిన అల్లర్లలో 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా కొన్ని వేల మంది నిరాశ్రయు లయ్యారు. పలువురి ఆస్తులు ధ్వంసమయ్యాయి. ఈ హింసపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంది. అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న బీరెన్‌సింగ్ ఈ ఏడాది తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత శనివారం వెళ్లారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపుర్ ప్రభుత్వం కట్టు-దిట్టమైన భద్రతా ఏర్పాట్లు- చేసింది. మిజోరం, మణిపుర్, అస్సాం, పశ్చిమ బెంగాల్, బిహార్‌లలో మోదీ పర్యటన సాగనుంది.

# ప్రతిసారి ప్రజలను మోసం చేయలేరు..

## జగన్‌కు పెమ్మసాని హితవు..

గుంటూరు: వైసీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సవాల్ విసిరారు. జగన్‌కు చేతనైతే మెడికల్ కళాశాలల్లో టెండర్లు పాడుకుని.. అభివృద్ధి చేయాలని ఛాలెంజ్ విసిరారు. గుంటూరు ప్రభుత్వ మహిళా కళాశాలను స్థానిక ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్‌తో కలిసి కేంద్రమంత్రి పరిశీలించారు. కళాశాల అభివృద్ధిపై అధికారులతో చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు..ప్రజల్ని ఎప్పుడో ఒకసారి మోసం చేయొచ్చేమో.. కానీ ప్రతిసారి చేయలేరనే విషయాన్ని మాజీ సీఎం జగన్ రెడ్డి గుర్తుంచుకోవాలని పెమ్మసాని హితవు పలికారు. గుంటూరు, రాజధాని ప్రజలు బాగా తెలివిగల వారని చెప్పుకొచ్చారు. ఎవరికి అధికారం ఇవ్వాలో ప్రజలకు బాగా తెలుసని అన్నారు. గత వైసీపీ హయాంలో మంగళగిరి ఎయిమ్స్‌కు కనీసం నీళ్లు, రోడ్లు కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలోనే మెడికల్ కళాశాలకు అనుమతి తీసుకున్నామని గుర్తుచేశారు. కానీ, ఇప్పుడు జగన్ ఏదో తానే కష్టపడి తెచ్చినట్లు మాట్లాడటం చూస్తుంటే విడ్డూరంగా ఉందని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సెటైర్లు వేశారు.

# పార్టీ కేడర్‌తో సమావేశం..

మెదటిపేజీ తరువాయి...

పలికారు. అలాంటి ఆవేశాలు ప్రదర్శిస్తే కుట్రదారులు ఆశించిన ప్రయోజనాలు నెరవేరుతాయన్నారు. ఆ క్రమంలో ఇటీవల మచిలీ పట్నంలో చోటు చేసుకున్న ఘటనను ఈ సందర్భంగా ఆయన ఉదాహరణగా వివరించారు.ఒక యూట్యూబ్ ఛానెల్‌లో వ్యక్తి అభ్యంతరకర భాష ఉపయోగించి మాట్లాడారని చెప్పారు. అతను ఆ విధంగా మాట్లాడేలా సిద్ధం చేసి.. ప్రచారం చేయడం వెనక ఉన్న కుత్సిత ఆలోచనను మనం పసిగట్టాల్సి ఉందని పార్టీ శ్రేణులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. ఈ అంశంపై చట్ట ప్రకారం కేసులు పెట్టి ముందుకు వెళ్ళాల్సి ఉందని సూచించారు. అంతేకానీ.. తొందరపడి మరో మార్గంలో వెళ్ళి ఘర్షణ పడటం ద్వారా సమస్య జటిలం అవుతుందని అభిప్రాయ పడ్డారు.కులాలు, మతాల మధ్య విభేదాలు తీసుకు వచ్చే విధంగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఫిర్యాదు చేయాల్సి ఉందంటూ పార్టీ శ్రేణులకు ఆయన స్పష్టం చేశారు. ఈ దిశగా ముందుకు వెళ్ళాలని జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలతోపాటు కూమిటీలోని నేతలను సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. సోషల్ మీడియా, యూట్యూబ్ చానెల్స్ రూపంలోనో, విశ్లేషకుల ముసు గులోనో రెచ్చగొట్టే వారినీ, అభ్య ంతరకర రీతిలో మాట్లాడే వారినీ భారత న్యాయ సంహిత ప్రకారం చట్టం ముందు నిలపాలని పేర్కొన్నారు.వీరి వెనక ఉ ండి.. వ్యవస్థీకృ తంగా రెచ్చగొట్టి కుట్రలు చేసే వారిపైనా ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయించాలని పార్టీ కేడర్‌కు ఆయన సూచించారు. అయితే మచిలీపట్నం వివాదంపై అంతర్గత విచారణ జరపాలంటూ ఇప్పటికే పార్టీలోని నేతలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చానని వెల్లడించారు. ఈ ఘటనలో పాలు పంచుకున్న వారికి నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని కూడా ఇచ్చానని వివరించారు.

# బలపడిన అల్పపీడనం..

## ఏపీకి భారీ వర్ష సూచన..




విశాఖపట్నం: పశ్చిమ మధ్య బంగాళాఖాతం, ఉత్తర కోస్తా, దక్షిణ ఒరిస్సాను అనుకోని అల్పపీడనం కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావం వలన రాబోయే 24 గంటల్లో ఆంధ్రప్రదేశ్ అంతట భారీ వర్షాలు పడేటువంటి అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. పలు చోట్ల ఉ రుములు మెరుపులతో కూడిన వర్షాలు పడుతాయని తెలిపారు. సముద్ర తీరం వెంబడి బలమైన గాలులు వీచే అవకాశం ఉందని మత్స్యకారులు వేటకు వెళ్ళకూడదని హెచ్చరించారు. పశ్చిమ మధ్య తీరానికి ఆనుకుని ఉన్న వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరంలో కేంద్రీకృతమై ఉందని అధికారులు స్పష్టం చేశారు.అల్పపీడనం ప్రభావంతో.. ఏపీలోని పలు జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ సూచించారు. ప్రజలు దూర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

# విశాఖ స్టీల్‌పై లెఫ్ట్ పార్టీల దుష్ప్రచారం

**మూడు రాజధానుల పేరుతో జగన్ నాటకాలు**

**కూటమి ద్వారా ఎపిలో అభివృద్ధి పరుగులు**

**నేడు విశాకలో సారథ్య సమావేశానికి నడ్డా రాక**

**బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ వెల్లడి**

విశాఖపట్నం,సెప్టెంబర్13: గత జగన్ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో డ్రామాలు ఆడిందని,దీనిని ప్రజలు అప్పుడే ఎలా మరచిపోతారని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి వ్యవహరించారని ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వం మైనార్టీల నిధులను దారి మళ్లించిందని ఆరోపించారు. శనివారం విశాఖపట్నంలో పీవీఎన్ మాధవ్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మాధవ్ మాట్లాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించడంతో పురోభివృద్ధి చెందుతోందని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై వామపక్ష పార్టీల దుష్ప్రచారాన్ని నమ్మొద్దని అన్నారు. విశ్వాఖ ప్లాంట్‌కు ఎలాంటి ఢోకా లేదన్నారు. అమ్మడం అన్న పరిస్థితి లేకుండా ఆర్థిక సాయంతో కేంద్రం ఆదుకుందని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఎన్డీఏ సారథ్యంలో పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుంది. అమరావతి రాజధాని నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ప్రైవేటీకరణను ఒక భూతంలా చూపించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రైవేటీకరణ అనేది అన్ని దేశాల్లోనూ జరుగుతోంది. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని మొదట కోరింది బీజేపీనే. విశాఖ ఉక్కు పరిశ్రమలో ఏదో జరిగిపోతోందని కొంతమంది అపోహలు సృష్టిస్తున్నారు. స్టీల్ ప్లాంట్ విషయంలో జరుగుతున్న మంచిని ఎందుకు బయటకు చెప్పడం లేదని పీవీఎన్ మాధవ్ ప్రశ్నల వర్షం కురిపించారు. విశాఖలో సారథ్యం భారీ బహిరంగ సభ నిర్వహించనున్నామని... ఈ సభకు బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. విశాఖలోని రైల్వే మైదాన వేదికలో ఈ సభ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్. సారథ్యం యాత్ర బహిరంగ సభలో బీజేపీలోని ప్రతి కార్యకర్తను భాగస్వామ్యం చేస్తున్నామని వివరించారు. కడప నుంచి సారథ్యం యాత్ర ప్రారంభించామని గుర్తుచేశారు. సారథ్యం యాత్రకు రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన వచ్చిందని చెప్పుకొచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని స్ఫూర్తిగా తీసుకుని బీజేపీలోని ప్రతి కార్యకర్త పని చేయాలనే విధంగా సారథ్యం యాత్ర చేపట్టామని వెల్లడించారు. సారథ్యం యాత్రలో వైతాలికులను గుర్తించి వారిని స్మరించుకున్నామని తెలిపారు. సారథ్యం యాత్రలో చాయ్ పై చర్చ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్. కేంద్ర ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో ప్రజలకు అందుతున్నాయి. అక్టోబర్ 2తేదీన ఏపీవ్యాప్తంగా ఖాదీ సంతలను నిర్వహిస్తాం. నెక్స్ట్ జనరేషన్ జీఎస్‌టీ సాహసోపేతమైన నిర్ణయం. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో అనేక రకాల వస్తువుల ధరలు తగ్గనున్నాయి. సెప్టెంబర్ 17వ తేదీన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ విశాఖపట్నంలో పర్యటిస్తారు. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ విజయవంతమైంది. విశాఖలో 'సారథ్యం' బహిరంగ సభను ఆదివారం నిర్వహించనున్నట్లు మాధవ్ తెలిపారు. ఈ సభకు పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాతో పాటు-.. రాష్ట్ర నేతలు హాజరవుతున్నారు. విశాఖలోని రైల్వే మైదానం వేదిక ఈ సభ జరగనుంది. 'సారథ్యం' బహిరంగ సభలో విశాఖలోని పార్టీ ప్రతి కార్యకర్తను భాగస్వామ్యం చేస్తున్నట్లు- మాధవ్ తెలిపారు. కడప నుంచి సారథ్యం యాత్ర ప్రారంభించాం. రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన వచ్చింది. ఈ యాత్రలో చాయ్‌పే చర్చ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని మాధవ్ పేర్కొన్నారు.

# కింది రాష్ట్రాలకే మిగులు జలాల హక్కు

**విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు**

గుంటూరు,సెప్టెంబర్13: మిగులు జలాలలను కింది రాష్ట్రాలు ఉపయోగించుకునే హక్కు ఉందని విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు అన్నారు. గోదావరి మిగులు జలాలను ఉపయోగించుకునే హక్కు ముమ్మాటికీ ఎపికి ఉందన్నారు. ఉమ్మడి ఏపీలో కోస్తాంధ్ర నిర్లక్ష్యానికి గురైందని ఆయన అన్నారు. గుంటూరు బాలానంద కేంద్రంలో ఆలోచనపరుల వేదిక ఆధ్వర్యంలో 'నదీ జలాల హక్కుల పరిరక్షణ, నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం'పై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఉమ్మడి ఏపీలో హైదరాబాద్ కేంద్రీకృతంగా అభివృద్ధి కోసం నిధులు ఖర్చు చేశారన్నారు. గత 40 ఏళ్లలో ఒక్క భారీ సాగునీటి ప్రాజెక్టు కూడా కోస్తాంధ్రకు రాలేదని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం దశాబ్దాలుగా జరుగుతూనే ఉందని పేర్కొన్నారు. ప్రాజెక్టు డిజైన్లు, నిర్మాణం అంతా రైతుల అవసరాల కోసమే జరగాలని చెప్పారు. మిగులు జలాలు వాడుకునే హక్కు చివరి రాష్ట్రం ఏపీకి ఉంది. ఒక బేసిన్‌నుంచి మరో బేసిన్‌కు నీరు తరలించుకోవచ్చు.ఈ విషయాలు బచావత్ ట్రైబ్యునల్ గతంలో స్పష్టం చేసింది. కానీ తెలంగాణ అనవసర రాద్ధాంతం చేసి మిగులు జలాలపై అసత్య ప్రచారం చేస్తోంది. దీన్ని సాకుగా చూపి తెలంగాణ అనుమతులు లేని ప్రాజెక్టులు నిర్మిస్తోందని ఏబీ వెంకటేశ్వరరావు అన్నారు. కింద సముద్రంలోకి పోతున్న జలాలపై పేచీ పెట్టడం సరికాదన్నారు. బనకచర్ల పేరుతో ఇటీవల చంద్రబాబునాయుడు కొత్త ప్రతిపాదన తేగా తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసింది.

# ఉత్తరాంధ్రకు ఆయువుపట్టు భోగాపురం విమానాశ్రయం

మెదటిపేజీ తరువాయి...

పూర్తి పటిష్టతతో పూర్తి చేసే దిశగా వెళ్తున్నామని తెలిపారు.విశాఖ పట్నం నుండి విమానాశ్రయం ను తీసుకుపోతున్నామన్న ఆందోళన ఎవ్వరికి అవసరం లేదని, స్పష్టమైన కార్యాచరణతో మునుపటికంటే వేగంగా, భోగాపురం విమానాశ్రయానికి చేరుకునే ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇందుకోసం ముందుగానే ఏడు పాయింట్లను ఎంచుకున్నామని, ఆ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ తగ్గించడం, రోడ్డు విస్తరణ చెయ్యడం వంటి అంశాల ద్వారా మరింత వేగంగా భోగాపురం కు చేరుకునే అవకాశం ఉందని తెలిపారు.విమానాశ్రయానికి రోడ్ కనెక్టివిటిని సైతం పెంచుతున్నామని స్పష్టం చేశారు. ట్రాఫిక్ డైవర్షన్ రోడ్ ఎక్స్టెన్షన్ ద్వారా విశాఖపట్నం నుంచి సైతం సులభంగా విమానాశ్రయానికి చేరుకునేలా భీమిలి, తాళ్లవలస, పరదేశి పాలెం, ఆనంద పురం, వేపగుంట, వివిధ పాయింట్ల దగ్గర రోడ్డు విస్తరణ, ట్రాఫిక్ తగ్గింపు అంశాలపై దృష్టి సారించామని తెలిపారు. విశాఖపట్నం వాసులు తమ నుంచి ఎయిర్ పోర్ట్ ను దూరంగా తీసుకుపోతున్నారు నా అనుమానం అవసరం లేదని ఈ ఏడు పాయింట్లు క్లియర్ చేయడం ద్వారా మరింత చేరువ అవుతారని అన్నారు.అలాగే విశాఖపట్నం సిటీ నుండి హైవేకు మెట్రో కారిడార్ నిర్మాణం చెయ్యడం చంద్రబాబు దూర దృష్టి కి నిదర్శనం అని అన్నారు. అది కూడా పూర్తయితే మరింత త్వరగా భోగాపురం కు చేరుకునే అవకాశం ఉందని తెలిపారు. వీటితోపాటు భువనేశ్వర్ నుండి విశాఖపట్నం వరకు ఆరు లైన్ల బీచ్ కారిడార్ కోసం కూడా శరవేగంగా స్పష్టమైన డిపిఆర్ తో ముందుకు వెళ్తున్నామని అది పూర్తయితే మరిన్ని బహుళ ప్రయోజనాలు చేరువవుతాయని స్పష్టం చేశారు. వీలున్నంత తీరానికి దగ్గరగా బీచ్ కారిడార్ నిర్మాణం అవుతుందని. దీనికి డిపిఆర్ కూడా ఆల్రెడీ ప్రిపేర్ అయిందని స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్పోర్ట్ మూడు జిల్లాలకు వినియోగంతో పాటు ఉత్తరాంధ్రకు ఆయువుపట్టుగా నిలుస్తుందని తెలిపిన రామ్మోహన్ నాయుడు. దేశంలోనే ఎంత అందమైన ఏర్పాటు తాను ఎక్కడ చూడలేదని ఆనందం వ్యక్తం చేశారు. చాలా చక్కగా నిర్మాణం జరుగుతోందని రామ్మోహన్ నాయుడు తన సంతృప్తిని వ్యక్తం చేశారు. జిఎంఆర్ సంస్థ కూడా స్థానికంగా చెందిన జిఎంఆర్ కు చెందినది కావడంతో మరింత ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా పూర్తిస్థాయి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. స్థానికంగా డ్రైనేజీ, కనెక్టివిటీ రోడ్ల విషయంలో ఫిర్యాదులు అందాయని స్థానిక నాయకత్వం అధికారులకు ఈ సమస్యపై ఇప్పటికే అవగాహన ఉందని. వీలైనంత వేగంగా వాటిని కూడా పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. గతంలో సంవత్సరానికి 36 లక్షల కనెక్టివిటీ తో విశాఖపట్నం ఎయిర్పోర్ట్ ఉండేదని.కానీ భోగాపురం ఎయిర్పోర్ట్ మొదటి దశ నిర్మాణం పూర్తి అయితే 60 లక్షల కనెక్టివిటీ ఒక సంవత్సరానికి సాధిస్తుందని స్పష్టం చేశారు కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన 2024 జూన్ నాటికి నెలకు రెండు లక్షల 30 వేల మంది విశాఖపట్నం ఎయిర్పోర్ట్ నుంచి వివిధ ప్రాంతాలకు ప్రజలు వెళ్ళేవారని.. తానూ కేంద్ర మంత్రిగా భాధ్యతలు తీసుకున్న తరువాత తీసుకున్న ప్రత్యేక చొరవతో ప్రస్తుతం నెలకు రెండు లక్షల డబ్బై వేలమంది ప్రయాణాలు సాగిస్తున్నారని తెలిపారు. తాను ప్రత్యేకంగా చొరవ తీసుకుని శాభారిమలై కొచ్చికి ఒక సర్వీసును, అదేవిధంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన ఇరువురు గవర్నర్లు కంభంపాటి, అశోక్ గజపతిల సూచనల మేరకు. భువనేశ్వర్, గోవా లకు సైతం సర్వీసులను ఏర్పాటు చెయ్యడం జరిగిందని అన్నారు.భోగాపురం తాను కేంద్ర మంత్రిగా భాధ్యతలు తీసుకునే సమయానికి కేవలం ఇరవై ఎనిమిది శాతం మాత్రమే పనుల పురోగతి ఉందని, ప్రస్తుతం ఎనభై ఆరు శాతం కు చేరుకుందని తెలిపారు. ఈ డిసెంబర్ కు వ్యాలిడేషన్ ఫ్లైట్ ను రన్ చెయ్యడం జరుగుతుందని స్పష్టం చేశారు. మూల పేట లో పోర్టు, భోగాపురం లో ఎయిర్ పోర్ట్, విశాఖపట్నం లో ఐటి విప్లవం ద్వారా భవిష్యత్ లో ఉత్తరాంధ్ర మరింత వృద్ధి సాధిస్తుందని స్పష్టం చేసిన రామ్మోహన్ నాయుడు.నారా లోకేష్ ప్రత్యేక చొరవతో అభివృద్ధి మరింత వేగంగా సాగుతోందని స్పష్టం చేశారు.నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారి విషయం లో సైతం నారా లోకేష్ చూపించిన తెగువ ప్రసంశనీయం అని, దాదాపు నలభై ఎనిమిది గంటలకు పైగా ఇదే అంశం పై పూర్తిగా సమిక్షను నిర్వహించి.. యాత్రికుల సమస్యను ఒడ్డుకు చేర్చారని తెలిపారు. వారికి సురక్షితంగా విమాన ప్రయాణాన్ని ఏర్పాటు చేసి క్షేమంగా చేర్చడంలో కేంద్ర మంత్రిగా తన పూర్తి తోడ్పాటును అందించానని తెలిపారు. గతంలో కూడా ఇదే తరహాలో దేశ, విదేశాల్లో యాత్రికులు, తెలుగువాళ్ళు చిక్కుకున్న సమయంలో కూడా ఇదే తరహా స్ఫూర్తిని టిడిపి సర్కారు చూపించిందని స్పష్టం చేశారు.అనంతపురం లో జరిగిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమం ఘన విజయం సాధించిందని, ఇది కూడా జీర్ణించుకోలేని వైసిపి నేతలు. యధావిధిగా తమపై విషం చిమ్ముతున్నారని ఎద్దేవా చేశారు. బూతులు, రెచ్చగొట్టే మాటల ద్వారా పెట్టుబడిదారులు సైతం భయపడే పరిస్థితికి రాష్ట్రం చేరుకుందని, వారి భయాలను తొలగించే పనిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టారని తెలిపారు.

# విద్యార్థి దశ నుంచే క్రీడల్లో రాణించాలి: ప్రదీప్ రెడ్డి

మంత్రాలయం(విజయసారథి):విద్యార్థి దశ నుంచే క్రీడల్లో నైపుణ్యం సాధించాలని వైసీపీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షుడు ప్రదీప్ రెడ్డి అన్నారు. క్రీడల వల్ల ఆరోగ్యం, మానసిక ఉల్లాసం, సాంఘిక సౌభ్రాతృత్వం మరింత మెరుగవుతుందన్నారు. శనివారం మంత్రాలయం మండలం తుంగభద్ర జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేశారు. క్రీడాకారులకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఉపాధ్యాయులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.



# ఇస్కఫ్ లక్ష్య సాధనకు కృషి చేస్తాం



శ్రీకాకుళం(విజయసారథి):భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం (ఇస్కఫ్) లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసి, సంస్థ లక్ష్యాల సాధనకు కృషిచేస్తామని ఇస్కఫ్ శ్రీకాకుళం జిల్లా శాఖ అధ్యక్షులు బుడుమూరు వెంకట సూర్యనారాయణ రాజు పేర్కొన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని ఎస్వీడి కళ్యాణమండపంలో నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికకు ముఖ్య నిర్వహణ అధికారిగా ఇస్కఫ్ రాష్ట్ర శాఖ కార్యదర్శి సనపల నర్సింహులు వ్యవహరించారు. ఈ సందర్భంగా నర్సింహులు మాట్లాడుతూ ప్రజల మధ్య స్నేహం, సాంస్కృతిక సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో పనిచేస్తున్న ఏకైక అంతర్జాతీయ సంస్థ ఇస్కఫ్ లో సభ్యులుగా చేరాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమం జిల్లా శాఖ మాజీ అధ్యక్షులు మల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. నూతన కార్యవర్గం గౌరవ అధ్యక్షులుగా బుడుమూరు శ్రీరామమూర్తి, గౌరవ సలహాదారునిగా గేదెల ఇందిరా ప్రసాద్, అధ్యక్షునిగా బి.వి.ఎస్.ఎన్.రాజు, ఉపాధ్యక్షులుగా సనపల నారాయణరావు, సీపాన రామారావు, టి.కామేశ్వరి, సాహుకారి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా జి.వి.నాగభూషణరావు, కోశాధికారిగా కె.భాస్కరరావు, కార్యదర్శిగా గురుగుబెల్లి రాజేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా దిబ్బ ప్రసాదరావు, గేదెల లక్ష్మి, టి.తిరుపతిరావు, సాధు కామేశ్వరరావు, కార్యవర్గ సభ్యులుగా నాగేశ్వరరావు, ఈశ్వరరావు, చౌదరి సత్యనారాయణ, వడ్డాది విజయకుమార్, కుంచి చిన్నారావు, టి.వి.రమణ, తంగి ఎర్రమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఇస్కఫ్ జిల్లా సంఘం నాయకులు, తెలుగు రచయితల సంఘం జిల్లా శాఖ అధ్యక్షులు ఉత్తరావల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ సంక్షేమం అభివృద్ధికై కలిసికట్టుగా ముందుకు వెళ్దాం

ఆముదలవలస(విజయసారథి): ఆముదలవలస రూరల్ బేతేలు చర్చి నందు శ్రీకాకుళం పాస్టర్స్ అండ్ లీడర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆముదలవలస నియోజకవర్గ కార్యవర్గ సభ్యుల సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు రెవరెండ్ శామ్యూల్ అరుణ్ కుమార్ నిర్వహించారు ఈ సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో పాస్టర్స్ కి అందిస్తున్నటువంటి అజెండాను అమలుపరిచే విధంగా పనిచేస్తామని తెలియజేస్తూ కొన్ని సంవత్సరాల ఆముదాలవలస నియోజకవర్గంలో మండలాలలో బరియల గ్రౌండ్ల స్థలాలు మున్సిపాలిటీలో ఉన్న బరియల్ గ్రౌండ్ యొక్క అభివృద్ధి గత ప్రభుత్వంలో పూర్తిగా నిర్లక్ష్యం చేయబడి ఎన్నో కార్యక్రమాలు కేవలం వినతి పత్రాలకే పరిమితమయ్యాయి ఈ సమస్యలను అధికారులు ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకుని వెళ్తామని ఇది సాధించి తీరుతామని అసోసియేషన్ ప్రతినిధులు పిలుపునిచ్చారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇస్తున్నటువంటి పాస్టర్లు గౌరవ వేతనం విడుదల చేయాలని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నటువంటి పాస్టర్స్ ను ఆదుకోవాలని వెంటనే గౌరవ వేతనం విడుదల చేయాలని కోరారు కొత్తవారు గౌరవ వేతనం ఇవ్వడానికి అవకాశం కల్పించాలని కూడా కోరారు క్రైస్తవ మైనారిటీలు అందరూ



కలిసికట్టుగా ఐక్యతతో సంఘ భేదం లేకుండా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రతిపాటి ప్రసాద్ సువార్త కోఆర్డినేటర్ బ్రదర్ అసిర్ కుమార్ ఉపాధ్యక్షులు రావి సూర్యనారాయణ కోశాధికారి జాన్ పీటర్ సహాయ కార్యదర్శులు రమేష్ మధు మున్సిపాలిటీ అధ్యక్షులు జీడి పాలు గారు కార్యదర్శి చంద్రశేఖర్ పట్నాయక్ భీమపాలక కృష్ణారావు వెల్ఫేర్ కోఆర్డినేటర్ జోసెఫ్ గారు నాలుగు మండలాల ఎగ్జిక్యూటివ్ సభ్యులు మొదలగు వారు పాల్గొన్నారు.

# పరిశ్రమలు - ప్రభుత్వం రెండూ కలిసి ముందుకు వెళ్ళాలి

మన లక్ష్యం - ప్రపంచ స్థాయిలో ముందువరుసలో నిలవడం పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి డా.ఎన్ యువరాజ్

- రాష్ట్ర ప్రాధాన్యతలలో పారిశ్రామిక అభివృద్ధి అగ్రస్థానంలో ఉంది

- పెట్టుబడిదారుల సమస్యలను వేగంగా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం : జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

తిరుపతి(విజయసారథి):పరిశ్రమలు, ప్రభుత్వం రెండూ కలిసి ముందుకు వెళితేనే ప్రపంచ స్థాయిలో లో ముందువరుసలో ఉంటామని పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి డా.ఎన్ యువరాజ్ తెలిపారు.శనివారం ఉదయం తిరుపతి లోని కెన్సెస్ హోటల్ నందు ఏర్పాటు చేసిన సులభతర వాణిజ్య అవగాహన ప్రాంతీయ సదస్సు లో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ డా.ఎస్. డా.ఎస్. వెంకటేశ్వర్ హాజరవగా, పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి డా.ఎన్ యువరాజ్ విర్చువల్ గా హాజరై పరిశ్రమ యజమానులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ..గ్లోబల్ స్థాయిలో భారత్ అనేది విస్తృతమైన అవకాశాలున్న దేశం అని ఆ అవకాశాలను వాడుకోవాలంటే ప్రస్తుత వ్యవస్థలో సరళీకరణ, ఆన్‌లైన్ సౌకర్యాలు, నమ్మకం ఆధారిత విధానం ఉండాలన్నారు. అప్పుడు మాత్రమే దేశం డబుల్ డిజిట్ గ్రోత్ సాధిస్తుందన్నారు.అనే కాన్సెప్ట్ 1990 ల నుంచే మొదలైందని, 1991-92లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయని, అప్పటి నుంచి ఇది మరింత ప్రాధాన్యం సంతరించుకుందని అన్నారు. ఏ పెట్టుబడైనా సులభంగా జరిగేలా చేస్తేనే ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మన రాష్ట్రం ఈ విషయంలో ముందుందని,అందులో భాగంగా గతంలో రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ విండో సిస్టమ్, మీ సేవా కేంద్రాలు, గ్యారెంటీ యాక్ట్ వంటి కార్యక్రమాలను ప్రారంభించి0దన్నారు. కానీ ఇంకా మెరుగుదల అవసరం ఉందని తెలిపారు. భారత ప్రభుత్వం ఇటీవల గుర్తించిందని, వీటిలో ఫైర్ అప్రూవల్స్, బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్స్, లేఅవుట్ అప్రూవల్స్ వంటి అంశాలు ఉన్నాయని, వీటిపై రాష్ట్రాల పనితీరు ఆధారంగా ర్యాంకింగ్ చేస్తున్నారన్నారు. మన రాష్ట్రం ప్రస్తుతం మంచి స్థాయిలో ఉన్నా, టాప్‌లో లేదని, సింగపూర్, యూరప్ దేశాల స్థాయిలో మనం నిలబడాలంటే గ్లోబల్ బెంచ్‌మార్క్ తీసుకొని ముందుకు వెళ్ళాలని అన్నారు. పరిశ్రమలు నైతిక విలువలను పాటిస్తూ, నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా అనుసరించాలన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీ పడాలంటే కేవలం ఉత్పత్తులు తయారు చేయడమే కాకుండా, వాటి నాణ్యతను కూడా నిలబెట్టుకోవాలని పరిశ్రమ యజమానులకు సూచించారు. ప్రభుత్వం పరిశ్రమలకు మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని అన్నారు. మీ ఆలోచనలు, ప్రతిపాదనలు, రంగాలవారీగా అవసరాలను స్పష్టంగా తెలియజేయాలన్నారు. మనం కలిసి పనిచేస్తే, ఆంధ్రప్రదేశ్ లో ముందువరుసలో నిలబడటమే కాకుండా, ప్రపంచానికి ఒక మోడల్‌గా నిలుస్తుందని తెలిపారు. చిన్న స్థాయి వ్యాపారాలు ఏ అనుమతి లేకుండానే వెంటనే ప్రారంభించేలా లిస్ట్ తయారు చేయాలని, ఉదాహరణకు, ట్రేడ్ లైసెన్స్ అవసరం లేని వ్యాపారాలు ఉంటే వాటిని గుర్తించాలన్నారు. పరిశ్రమల సంఘాలు ప్రభుత్వానికి స్పష్టమైన సూచనలు ఇవ్వాలన్నారు. 2025 నాటికి భారత్ మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా వచ్చే 10-15 ఏళ్లలో ప్రపంచంలో టాప్ 2 లోకి రావడానికి అవకాశముందన్నారు. యంఎస్ఎంఇ, ముఖ్యంగా సూక్ష్మ మరియు చిన్న పరిశ్రమలు క్వాలిటీ మైలురాళ్లకు చేరుకోవాలంటే ప్రభుత్వ సహాయం అవసరం ఉంటుందన్నారు. మీరు సెక్టార్ వారీగా అవసరాలను తెలపాలని కోసం 20% లేదా 30% గ్రాంట్ కు మేము మద్దతు ఇస్తామన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రాధాన్యతలలో పారిశ్రామిక అభివృద్ధి అగ్రస్థానంలో ఉందని, పెట్టుబడిదారుల సమస్యలను వేగంగా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. పరిశ్రమలకు సంబంధించిన ప్రతినిధుల సమస్యలు, అభ్యర్థనలు అన్నీ సేకరించి ఆన్‌లైన్‌లో ఉంచి, సమయపాలనతో పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు. గాజులమండ్యం ఐటీ పార్క్‌కు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు, ఏపీడీసీ ప్రతినిధులు హాజరై స్థానిక సమస్యలు ముఖ్యంగా రహదారి, వీధి దీపాలు వంటి అంశాలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.తిరుపతి జిల్లా స్థూల జిల్లా ఉత్పత్తిలో 45% పరిశ్రమల వల్లనే వస్తోందని, ప్రతీ వారం రెండు మూడు రోజులు పారిశ్రామిక రంగానికి కేటాయిస్తున్నానని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి పరిశ్రమల సమస్యలు త్వరగా పరిష్కరించాలనే దిశగా మార్గనిర్దేశం చేస్తున్నారని, ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుండి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. తిరుపతి జిల్లా పెట్టుబడుల కేంద్రంగా అభివృద్ధి చెందుతున్నదని, శ్రీ సిటీ, నాయుడుపేట, కృష్ణపట్నం, స్మార్ట్ సిటీ, రౌతుమాల ఇండస్ట్రియల్ పార్క్ వంటి విభిన్న పారిశ్రామిక నమూనాలు ఇప్పటికే విజయవంతం అవుతున్నాయని అన్నారు. తిరుపతి?నాయుడుపేట జాతీయ రహదారి, గూడూరు?రేణిగుంట రైల్వే ట్రిప్లింగ్, కృష్ణపట్నం, పోర్టులు, తిరుపతి ఎయిర్‌పోర్ట్ లభ్యతతో ఈ ప్రాంతం తూర్పు తీరంలో పెట్టుబడులకు అత్యంత అనుకూలంగా ఉందని అన్నారు. రాబోయే 10?15 ఏళ్లలో ఈ త్రిభుజ ప్రాంతం (నెల్లూరు?తిరుపతి?చెన్నై) దేశంలోనే అగ్రశ్రేణి పారిశ్రామిక వృద్ధి ప్రాంతంగా అవతరించనుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఐ ఐ సి జెడ్ ఎమ్ విజయ్ భరత్ రెడ్డి, పరిశ్రమల శాఖ డి డి మురళి, సంబంధిత లైన్ అధికారులు, పారిశ్రామికవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కిర్లంపూడిలక్ష్మీ గణపతి ఆలయం వద్ద గొప్ప అన్నదానం



కాకినాడ(విజయసారథి): కాకినాడ జిల్లా మండల కేంద్రంకిర్లంపూడి సంత మార్కెట్ లో వేంచేసియున్న శ్రీలక్ష్మీగణపతి ఆలయం వద్ద శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా గొప్ప భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి కిర్లంపూడి, చిల్లంగి,జగపతినగరం, వేలంక గెద్దనాపల్లి,భూపాలపట్నంతో పాటు చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన అధికసంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదములు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మాజీ మంత్రి, రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం ఆశీస్సులతో గత 43 సంవత్సరాలుగా ఆలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం కూడా మూడు గ్రామాల భక్తులు,ఆయా గ్రామాల గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ పెద్దలు సహాయ సహకారాలతో భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి గతంలో ఎన్నడూ లేనివిధంగా భారీ సంఖ్యలో భక్తులు హాజరవ్వడం సంతోష దాయకమన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు, జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత తోట నవీన్,ఈ అన్నదాన కార్యక్రమానికి భారీ విరాళం అందజేసిన సంపర సుందర వినాయక వర్మ, పలువురు గ్రామ పెద్దలకు, అన్నదాన కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు పేరుపేరునా ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జగపతినగరం గ్రామ ఉప సర్పంచ్ గౌతు జగన్నాధరావు, సొసైటీ మాజీ అధ్యక్షుడు చదలవాడ బాబి,మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు,కాళ్ళ సత్యన్నారాయణ, ఆలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి ఆయా శాఖల అధికారులు సహకారం అందించాలి

## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం(విజయసారథి):జిల్లా అభివృద్ధికి ఆయా శాఖల అధికారులు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ల కాన్ఫరెన్స్ నేపథ్యంలో ఆయా శాఖల పరిధిలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు. గత కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో ఆయా శాఖల పరిధిలో వచ్చిన సమస్యలకు సంబంధించిన వివరాలను తెలపాలన్నారు. రాష్ట్రస్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తే తప్ప పరిష్కారం కాదు అనే సమస్యలను తెలపాలని సూచించారు. జిల్లాలో యూరియాకు సంబంధించి రోజు ఎంత డిమాండ్ ఉంది, ప్రస్తుతం సాగు జరుగుతోందా, రోజు ఎంత అవసరమవుతుంది, రైతు సేవ కేంద్రాలు పిఎసిఎస్ సొసైటీల ద్వారా యూరియాను అందిస్తున్నారా, వ్యవసాయ, ఉద్యాన శాఖల పరిధిలో సచివాలయాలలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లు ఎంతమంది ఉన్నారు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో సత్యసాయి త్రాగునీటి పథకంకు సంబంధించిన సమస్యలు ఏమున్నాయి, ప్రస్తుతం అమలు జరుగుతోందా అంటూ అడిగి తెలుసుకున్నారు. ప్రతి సోమవారం ప్రజా



సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అనంతరం మధ్యాహ్నం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల గురించి జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, తదితరులతో సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు సంబంధించిన నోట్స్ శనివారంలోపు తయారుచేసి ఆయా శాఖల అధికారులు అందించాలన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓ కేశవనాయుడు, సీపీఓ ఆశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిపిఓ నాగరాజు నాయుడు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, బిసి కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, మార్క్ ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, డీఈవో ప్రసాద్ బాబు, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఎన్ఐసి డీఐవో రవిశంకర్, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, హార్టికల్చర్ డీడి ఉమాదేవి, ఏటీఎంఐపి పిడి రఘునాథ్ రెడ్డి, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మనాయక్, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, డిటిసి వీర్రాజు, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, ఐసిడిఎస్ పిడి నాగమణి, జిల్లా మిషన్ వాత్సల్య డ మిషన్ శక్తి కోఆర్డినేటర్ డా.బి.ఎన్ శ్రీదేవి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హిందీ భాషకు అంకితభావంతో సేవలందించిన నిజమైన హీరో.: శేఖ్ హుస్సేన్ బాషా

నంద్యాల(విజయసారథి):సెప్టెంబర్ 14న మన దేశం హిందీ దివస్ జరుపుకుంటున్న సందర్భంలో, హిందీ భాషను ప్రజలకు దగ్గర చేసిన ఒక నిజమైన శ్రద్ధావంతుడిని స్మరించుకోవాలి. ఆయనే శేఖ్ హుస్సేన్ బాషా .హుస్సేన్ బాషా కేవలం ఉపాధ్యాయుడే కాదు ? ఆయన ఒక గురువు స్వరూపం, ఒక మార్గదర్శకుడు, ఒక మిత్రుడు. హిందీ ఉపాధ్యాయుడిగా తన ప్రయాణాన్ని ప్రారంభించి, అనేక పాఠశాలల్లో కష్టపడి పనిచేశారు. విద్యార్థులకు హిందీ భాషను పూర్తిగా బోధించడమే ఆయన ప్రధాన లక్ష్యం. కేవలం బోధనే కాకుండా, విద్యార్థులు అర్థం చేసుకునే వరకు ఓర్పుతో నేర్పించేవారు.తనకు ఎటువంటి పెద్ద సహాయం లేకపోయినా, అద్భుతమైన కష్టపడి పనిచేసే తత్వం ఆయనను ప్రత్యేకంగా నిలబెట్టింది. చిన్నప్పటినుంచి ఆయనకు హిందీపై ఆసక్తి పెంచిన గురువు సయ్యద్ ఇస్మాయిల్ . ఆయన ప్రేరణతో హుస్సేన్ బాషా జీవితమంతా హిందీ భాషకు సేవ అంకితం చేశారు.విద్యార్థులు మాత్రమే కాదు, ఆయనను కలిసిన ప్రతి ఒక్కరూ ఆయనను కుటుంబసభ్యుడిలా, స్నేహితుడిలా భావించారు. సమాజంలో గౌరవం పొందిన వ్యక్తిగా, తన కృషి వల్ల అందరికి ఆదర్శంగా నిలిచారు.శేఖ్ హుస్సేన్ బాషా నిజమైన కష్టపడే హీరో.




# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మంత్రాలయం విద్యార్థులు



మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు నరసింహ రాజు తెలిపారు. రాష్ట్రస్థాయిలో జరిగే ఫుట్‌బాల్, సెపక్ తక్రా పోటీలకు విద్యార్థులు తనుశ్రీ, అంజలి, రామనాయుడు, ఇస్మాన్, ధనశ్రీ, లలిత, రూబిక, పద్మశ్రీ, అఖిల ఎంపికైనట్లు వెల్లడించారు. పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయుడు విఠోబా రావు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, ఉమా విద్యార్థులను అభినందించారు.

# మంత్రాలయం మండలంలో ప్రారంభమైన భూ సర్వేలు.

మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయంతో పాటు వివిధ గ్రామాలలో భూముల రీ సర్వే చేపడుతున్నట్లు ఎమ్మార్వో రమాదేవి తెలిపారు. ఇందుకోసం రైతులు తమ పట్టా భూముల ఆర్ఓఆర్, అడంగల్, రెండు పాస్ ఫొటో సైజ్ ఫొటోలు, పాస్ బుక్ తదితర జిరాక్స్ కాపీలను సంబంధిత వీఆర్వో, సర్వేయర్లకు అందజేయాలన్నారు. భూముల రీ సర్వేకు మండలంలోని వివిధ గ్రామాలలో దండోరా కూడా వేయించినట్లు పేర్కొన్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT UTTEJITHA PRINTERS, H.No.801, BUDHAWARPETA, KURNOO 518001,A.P,
PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com